## విలేఖరులు కావలెను

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136



# జనసముద్రం న్యూస్

నిరంతర వార్తా ప్రవాహం

ప్రతి అక్షరం జనం కోసం

RNI NO:APTEL16151

Save Farmers

JANASAMUDRAM.COM

సంపుటి:05 సంచిక:04 శనివారం సెప్టెంబర్ 19,2026 ఎడిటర్: వేణు గోపాల్ రెడ్డి పేజీలు:08 వెల.రూ. 2.00


# మైనర్‌పై గ్యాంగ్‌రేప్..
# మృతదేహాన్ని పీక్కుతిన్న కుక్కలు

## ఘోరం:



దేశ రాజధాని దిల్లీలో దిగ్భ్రాంతికర ఘటన వెలుగుచూసింది. నమ్మి స్నేహితుల వెంట వెళ్లిన ఓ బాలిక.. వారి చేతుల్లో సామూహిక అత్యాచారానికి గురైంది. వారు ఆమెను చంపి, పొలాల్లోకి విసిరేశారు. ఆ తర్వాత మృతదేహాన్ని కుక్కలు పీక్కుతినడం సంచలనంగా మారింది. పోలీసులు వెల్లడించిన వివరాల ప్రకారం..దిల్లీ కి చెందిన 17 ఏళ్ల బాలిక స్నేహితుడిని కలిసేందుకు బయటకు వెళ్లింది. ఆ ఫ్రెండ్‌తో పాటు అతడికి తెలిసిన మరో ముగ్గురు మైనర్లతో కలిసి ఒక టెంపోలో ప్రయాణించింది. ఆ వాహనంలోనే వారు మద్యం తాగి.. బాలికపై సామూహిక అత్యాచారానికి పాల్పడ్డారని పోలీసులు తెలిపారు .

మిగతాది 2లో

# ఓటు చోరీ.. ప్రభుత్వం చోరీ..

## ఇప్పుడు పార్టీ చోరీ: రాహుల్ గాంధీ



మిగతాది 2లో

### పుట్టిన బిడ్డకు బంగారు ఉంగరం..

## 28న ప్రారంభం




మిగతాది 2లో

చెన్నై: ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన మరో హామీని నెరవేర్చేందుకు సీఎం విజయ్ నేతృత్వంలోని టీవీకే ప్రభుత్వం సిద్ధమైంది. ప్రభుత్వ ఆస్పత్రుల్లో జన్మించిన ప్రతి చిన్నారికీ ఒక గ్రాము బంగారు ఉంగరం ఇచ్చే పథకాన్ని ఈ నెల 28 నుంచి ప్రారంభించబోతున్నట్లు ప్రభుత్వం వెల్లడించింది. 'మేనమామ బంగారు ఉంగరం' పేరుతో ఈ పథకాన్ని సీఎం విజయ్ లాంఛనంగా ప్రారంభించనున్నారు.



# సిద్దిపేట జిల్లాలో విషాదం..
# ట్రాక్టర్‌ను ఢీ కొట్టిన ఆర్టీసీ బస్సు..

తిమ్మారెడ్డి పల్లి: సిద్దిపేట జిల్లా కొండపాక మండలం తిమ్మారెడ్డి పల్లి దగ్గర ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ట్రాక్టర్‌ను ఆర్టీసీ బస్సు వెనకాల నుంచి ఢీకొట్టింది. ఈ ఘటనలో 15 మందికి తీవ్ర గాయాలయ్యాయి. ఆస్పత్రికి తరలించారు. తిమ్మారెడ్డిపల్లి రాజు రహదారిపై ట్రాక్టర్‌పై వెళ్తున్న కూలీలను సిద్దిపేట డిపో ఆర్టీసీ బస్సు ఢీ కొట్టింది. ఇక.. మరో ప్రమాదంలో కారు అదుపు తప్పి డివైడర్‌ను ఢీ కొట్టింది.

## 15 మందికి తీవ్ర గాయాలు

### నార్సింగి--ఇబ్రహీం బాగ్ రోడ్డుపై ఘోర ప్రమాదం
### అదుపుతప్పి డివైడర్‌ను ఢీకొట్టిన ఇన్నోవా క్రిస్టా

నార్సింగి నుంచి ఇబ్రహీం బాగ్ వైపు వెళ్లే ప్రధాన రహదారిపై ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. వేగంగా దూసుకెళుతున్న యా07నా0565 నంబర్ గల ఇన్నోవా క్రిస్టా కారు అదుపుతప్పి డివైడర్‌ను ఢీకొట్టింది. అనంతరం ఎదురుదిశలో ఉన్న షాపుల్లోకి కారు దూసుకెళ్లడంతో భారీగా ఆస్తి నష్టం జరిగింది. ఈ ప్రమాదంలో పలువురికి గాయాలైనట్లు సమాచారం.

షాపులు ధ్వంసం కాగా, ప్రమాదం ధాటికి కారు ముందు భాగం పూర్తిగా నుజ్జునుజ్జయింది. ఒక్కసారిగా జరిగిన ప్రమాదంతో స్థానికులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. సమాచారం అందుకున్న గోల్కొండ పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని పరిస్థితిని పరిశీలించారు. కారు డ్రైవర్ మద్యం మత్తులో ఉన్నాడా లేక ప్రమాదానికి అతివేగం, నిర్లక్ష్య డ్రైవింగ్ లేదా మరేదైనా కారణమా అనే కోణాల్లో గోల్కొండ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# రేవంత్.. మా ఆస్తులు తీసుకుని రూ.వెయ్యి కోట్లు ఇవ్వండి: కేటీఆర్



మిగతాది 2లో

# హైకోర్టు తీర్పు..

## కాంగ్రెస్ పార్టీకి చెంపదెబ్బ:



మిగతాది 2లో

హైదరాబాద్: ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్‌పై అనర్హత వేటు వేస్తూ హైకోర్టు ఇచ్చిన తీర్పుపై బీఆర్ఎస్ ఎమ్మెల్యే, పిటిషనర్ కౌశిక్‌రెడ్డి స్పందించారు. తెలంగాణ భవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ... దానంపై అనర్హత వేటు.. బీఆర్ఎస్ పార్టీకి లభించిన విజయమని పేర్కొన్నారు. "అమ్ముడుపోతే.. అనర్హత వేటు తప్పదని మేం గతంలోనే చెప్పాం. హైకోర్టు తీర్పు కాంగ్రెస్ పార్టీకి చెంపదెబ్బ.






### దుగరాజపట్నంలో గ్రీన్‌ఫీల్డ్

# షిప్‌యార్డ్..

### ఏపీ ప్రభుత్వం కీలక ఒప్పందం



మిగతాది 2లో

## ఆర్టీసీలో గుర్తింపు సంఘం ఎన్నికల షెడ్యూల్ విడుదల




మిగతాది 2లో

హైదరాబాద్: తెలంగాణ ఆర్టీసీ లో కార్మికులు ఎనిమిదేళ్లుగా ఎదురుచూస్తున్న గుర్తింపు సంఘం ఎన్నికలకు ఎట్టకేలకు షెడ్యూల్ విడుదలైంది. ఈనెల 21 నుంచి ఎన్నికల ప్రక్రియ ప్రారంభం కానుంది.

# విశాఖలో వేలాది కుటుంబాలకు
# ఇంటిపై పూర్తి హక్కు:

## 28,445 కుటుంబాలకు ఇళ్ల పట్టాలు

- పేదలకు ఇళ్లపై పూర్తి హక్కులు
- 11 మండలాల్లో స్థలాల క్రమబద్ధీకరణ
- రూ.8,874 కోట్ల విలువైన భూములు
- 19,33,853 చదరపు గజాల స్థలాలు
- పట్టాతో విలువైన ఆస్తి, భవిష్యత్తుకు భద్రత
- పిల్లలకు వారసత్వ సంపద లభిస్తుందని సీఎం వెల్లడి
- దశాబ్దాల ఎదురుచూపులకు ముగింపు



హైదరాబాద్: రాష్ట్రంలో పేదలకు కలగా ఉన్న సొంతిల్లు.. ఇక శాశ్వత హక్కుగా మారుతోందని సీఎం చంద్రబాబు అన్నారు. దశాబ్దాలుగా ప్రభుత్వ స్థలాల్లో నివసిస్తున్న వేలాది పేద కుటుంబాలకు పూర్తి హక్కులు కల్పిస్తున్నామని చెప్పారు. శనివారం విశాఖలో 28,445 కుటుంబాలకు ఇళ్ల పట్టాలు అందిస్తున్నామని.. 11 మండలాల పరిధిలో రూ.8,874 కోట్ల విలువైన 19,33,853 చదరపు గజాల స్థలాలను క్రమబద్ధీకరిస్తున్నామన్నారు. ఈ మేరకు 'ఎక్స్'లో సీఎం పోస్ట్ చేశారు."ఇది కేవలం పట్టాల పంపిణీ కార్యక్రమం కాదు. 28 వేల కుటుంబాలకు వారి నివాసాలపై పూర్తి హక్కు కల్పించే చరిత్రాత్మక సందర్భం. ఈ పట్టాతో ప్రతి కుటుంబానికి ఒక విలువైన ఆస్తి దక్కుతుంది.. భవిష్యత్తుకు భద్రత కలుగుతుంది.. బిడ్డలకు వారసత్వ సంపద లభిస్తుంది.. ఆత్మగౌరవం, భరోసా దక్కుతుంది. దశాబ్దాలుగా నివసిస్తున్న ఇంటిపై హక్కు కోసం ఎదురుచూసిన ప్రతి కుటుంబంలో ఆనందం చూడటమే మా ప్రభుత్వానికి నిజమైన సంతృప్తి. సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు, సాగునీటి ప్రాజెక్టులు, పెట్టుబడులు, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తూ ప్రజల కోసం రోజుకో ముందడుగు వేస్తున్నాం. ప్రజల కలలకు రెక్కలు తొడుగుతున్నాం. ప్రపంచస్థాయి నగరంగా మారుతున్న విశాఖలో సామాన్య కుటుంబాలకు భరోసాను కల్పిస్తున్నాం.

# సంపాదకీయం

## సామాన్యుల సింహ దాహాలు!!

మహారాష్ట్ర ఫుడ్ అండ్ డ్రగ్ అడ్మినిస్ట్రేషన్ (ఎఫ్‌డీఏ) విభాగం ఇటీవల ఇస్కాన్ (కృష్ణ చైతన్య ఉద్యమ సంస్థ) నిర్వహించే ఈటరీ (మెస్‌లు, టిఫిన్ సెంటర్లు, హోటళ్లు మొదలైనవి)లపై దృష్టి పెట్టింది. ఇస్కాన్ కేవలం ఒక సంస్థ మాత్రమే కాదు. అదొక అంతర్జాతీయ మత, ఆధ్యాత్మిక ఉద్యమం. లక్షలాది అనుయాయులు ఉన్న ఉద్యమమది. అయితే ఎఫ్‌డీఏ కమిషనర్ తుకారామ్ ముండే లక్ష్యం స్పష్టంగా ఉన్నది: ఆహార కల్తీని నిరోధించడం. ఆయన దృష్టిలో ఎవరూ చట్టం కంటే ఉన్నతులు కాదు. ఇస్కాన్ సైతం అందుకు మినహాయింపు కాదు. అందుకే ఆ సంస్థ నిర్వహించే ఈటరీలపై దాడులు. ఎఫ్‌డీఏ కమిషనర్‌గా తుకారామ్ ముండే బాధ్యతలు చేపట్టిన 100 రోజుల్లో వెలుగులోకి వచ్చిన ఆహార కల్తీ ఉదంతాలు, అంతకు ముందు 18 నెలల్లో బహిర్గతమైన అటువంటి మొత్తం ఉదంతాల కంటే చాలా చాలా అధికంగా ఉన్నాయి.

మరి ప్రజలు ముండేను ఒక సింహంలా భావిస్తుండడంలో ఆశ్చర్యమేముంది? ఒక సూపర్--కాప్ కథ ఆధారంగా రూపొందిన బాలీవుడ్ సినిమా 'సింఘమ్' ప్రేరణతో ముండేను ఒక నిజ జీవిత సింహం అని ప్రజలు పిలుస్తున్నారు. వినియోగదారుల ఆరోగ్యానికి హాని చేసే కల్తీ ఆహారపదార్థాల విక్రయాన్ని అరికట్టేందుకు ఆయన చేపట్టిన చర్యల పట్ల ప్రజల ప్రతిస్పందనలో ఒక నిజం వెల్లడయింది. నిబంధనలు సరిగా పాటించని వ్యాపార సంస్థలు లైసెన్స్‌లు కోల్పోతామేమోనని భయపడుతున్నాయి. చట్టం తమకు సహాయకారిగా ఉన్నదనే ఆశాభావం ప్రజల్లో నిండుగా ఉదయించింది. ప్రభుత్వం ఎప్పుడో అడగవలసిన ప్రశ్నను ఒక అధికారి ఎట్టకేలకు అడుగుతున్నాడని వారు భావిస్తున్నారు: అసలు మీరు మాకు ఎటువంటి ఆహారాన్ని అందిస్తున్నారు?

అనునిత్యం ఫలహారాలు, భోజనాలు ఇంటిలో కాక బయట హోటళ్లలో చేసేందుకు మనం అలవాటు పడిపోయిన రోజులివి. మిఠాయిలు, మాంసాహార వంటకాలకు ఆన్‌లైన్ ఆర్డర్లు ఇవ్వడానికి మనం బాగా అలవాటుపడిపోయాం. అవి భద్రమైనవని మనం విశ్వసిస్తున్నాం, నిరభ్యంతరకరంగా భుజిస్తున్నాం. అయితే ముండే నేతృత్వంలో ఎఫ్‌డీఏ సిబ్బంది నిర్వహిస్తున్న దాడుల్లో ఆహార భద్రతా నిబంధనలు ఎంతగా ఉల్లంఘనకు గురవుతున్నాయో దిగ్భ్రాంతికరంగా తేటతెల్లమవుతోంది. చట్టాలు లేకపోవడం వల్లనా ఈ పరిస్థితి? కాదు. చట్టాలు ఉన్నాయి. వాటిని అమలుపరచకపోవడమే అసలు సమస్య. మరి చట్టాలను అమలుపరుస్తున్న తుకారామ్ ముండే ప్రజలకు ప్రేమాస్పదుడు కావడంలో ఆశ్చర్యమేముంది?

ఆయన ఒక అసాధారణ వ్యక్తిగా కనిపిస్తున్నారు. నిబంధనలను సాధారణంగా వక్రీకరించే లేదా పూర్తిగా ఎంపిక చేసిన వాటిని మాత్రమే అమలుపరిచే, అసలు పూర్తిగా ఉపేక్షించే వ్యవస్థలో నిర్భయంగా చట్టాలను ఉపయోగించి సత్పరిపాలనను అందిస్తున్న అధికారి ఒక విప్లవశీలిగా కన్పించడం కద్దు. ముండే విషయంలో జరిగింది ఇదే. తన విధ్యుక్త ధర్మాన్ని నిర్వర్తిస్తున్న అధికారిని ఒక సూపర్ హీరోగా ఎందుకు భావిస్తున్నారు? ముండేకు అత్యున్నతస్థాయి అధికారాలు లేవు. అయినా తన పరిమిత అధికారాల వినియోగంతోనే సింహంగా పేరు పొందారు. పెద్ద మనుషులుగా చలామణీ అవుతున్నవారు వ్యవస్థలోని లోపాలను వాడుకుని తప్పించుకోవడాన్ని నిత్యం చూస్తున్న ప్రజలకు చట్టోల్లంఘనలను ఉపేక్షించని అధికారి ఒక హీరోలా కనిపించడం అసహజమేమీ కాదు. ప్రజా శ్రేయస్సుకై స్వార్థపర శక్తులను ఎదుర్కోవడం ముండేకు ఇదే కొత్త కాదు. తన ఉద్యోగ జీవితం ఆరంభం నుంచీ ఆయన ఈ ధర్మ మార్గంలోనే నడుస్తున్నారు. ఎప్పుడూ ఎక్కడా రాజీపడకపోవడం వల్లే 21 సంవత్సరాల ఉద్యోగ జీవితంలో 25సార్లు బదిలీ అయ్యారు!

ఒక అధికారి తన బాధ్యతల నిర్వహణలో ఎదురయ్యే సంక్లిష్ట పరిస్థితులను సమర్థంగా ఎదుర్కొని ఉద్యోగ సోపానాలను అధిరోహించగలడు. అయితే ఉద్యోగ విధులు నిర్వర్తించడంలో అనివార్యంగా తీసుకోవల్సిన ప్రతి నిర్ణయం విషయంలోనూ దాని పర్యవసానాలు ఎలా ఉంటాయోనని ముందుగా బాగా ఆలోచించవలసిన అగత్యమున్న వ్యవస్థలో నిజాయితీపరుడైన అధికారి మనుగడ సాగించగలగడం చాలా కష్టం. తాను తీసుకోబోయే నిర్ణయంతో ఎవరు ఆశాభంగం చెందుతారు? ఒక రాజకీయవేత్త ఆక్షేపణ తెలుపుతాడా? ధనబలం దండిగా ఉన్న వ్యాపారవేత్త ఎవరైనా అసంతృప్తితో ఫోన్ చేస్తాడా? ఏదైనా ఒక మత వర్గం వారు నిరసనకు దిగుతారా? పలుకుబడి ఉన్న వ్యక్తులు ఉన్నత స్థాయిలో తమకు ఉన్న సంబంధాలను ఆ నిర్ణయానికి వ్యతిరేకంగా ఉపయోగించుకుంటారా? అసలు నిర్ణయాన్ని పూర్తిగా అమలుపరచకముందే బదిలీ ఉత్తర్వు వస్తుందేమో?! ఇటువంటి ప్రశ్నలు, సందేహాలతో సతమతమవ్వక తప్పని పరిస్థితులలో ఏ అధికారి అయినా దీక్షాదక్షతలతో ఎలా వ్యవహరించగలడు?

ప్రభుత్వ వ్యవస్థలు తమ స్వతంత్రతను క్రమంగా కోల్పోతున్నాయి. ఎందుకని? ప్రతి ప్రభుత్వాధికారీ అవినీతిపరుడు అయినందువల్లకాదు. అలా భావించడం ఒక మూస పద్ధతిలో ఆలోచించడమే అవుతుంది. స్వతంత్ర నిర్ణయాలు తీసుకునేవారిని శిక్షిస్తూ, చెప్పినట్లు చేసేవారిని అందలాలు ఎక్కిస్తున్న ఒక వ్యవస్థ సంబంధిత వ్యక్తులందరికీ ఒక శక్తిమంతమైన సందేశాన్ని పంపుతున్నది. 'స్వతంత్రంగా వ్యవహరించి అపాయాన్ని కొనితెచ్చుకోవద్దు' అని ఒక తీవ్ర హెచ్చరిక చేస్తున్నది. ప్రభుత్వ వ్యవస్థలో తరచూ అతి సులువుగా చేయగలిగే పని... అసలు ఏమీ చేయకపోవడమే. కష్టమైన పని ఏమిటంటే... చేయవలసిన పని చేయడమే!

చేయవలసిన పని చేస్తున్నాడు కాబట్టే తుకారామ్ ముండేను ప్రజలు మౌనంగా మెచ్చుకుంటున్నారు. ఆయనకు మద్దతుగా ఒక పెద్ద రాజకీయ ఉద్యమానికి వారు ఉపక్రమించలేదు. ఇది గమనార్హం. తుకారామ్‌కు మరొక ఉన్నత బాధ్యతను అప్పగించాలని ఎవరూ డిమాండ్ చేయడం లేదు. అయితే ముండే నిర్వహిస్తున్న ప్రతి

## విఘ్నేశ్వర యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో

### భక్తి పాటలతో అలరించిన మహిళల కోలాటం

ఎల్కతుర్తి సెప్టెంబర్ 18
(జనసముద్రం)



హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలం సూరారం గ్రామంలో వినాయక చవితి ఉత్సవాల్లో భాగంగా గురువారం రాత్రి భక్తి కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. విఘ్నేశ్వర యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విఘ్నేశ్వర మంటపంలో గొల్లవాడ రాజరాజేశ్వర కొలాట భజన బృందం, కందుగులవారి ఆధ్వర్యంలో మహిళలు కోలాట ప్రదర్శన నిర్వహించారు.సుమారు 25 మంది మహిళలు సంప్రదాయ కోలాటాలు వేస్తూ విఘ్నేశ్వరుడికి సంబంధించిన భక్తి పాటలు ఆలపించారు. మహిళల కోలాటాలు, భజనలతో మంటపం వద్ద ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. భక్తులు కార్యక్రమాన్ని ఆసక్తిగా తిలకించారు.కార్యక్రమాన్ని విఘ్నేశ్వర మంటపం కమిటీ అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, డైరెక్టర్లు, సభ్యులు పర్యవేక్షించారు. మహిళా భక్తులు, భజన బృందం సభ్యులకు విఘ్నేశ్వర యూత్ అసోసియేషన్ సభ్యులు సహకరించారు.కోలాట భజన బృందం కార్యక్రమానికి సహకరించిన యూత్ అసోసియేషన్ సభ్యులకు కందుగులవారు కృతజ్ఞతలు తెలిపారు.గ్రామంలో సంప్రదాయ కళలు, భక్తి కార్యక్రమాలను ప్రోత్సహిస్తున్న యూత్ అసోసియేషన్‌ను అభినందించారు.ఈ కార్యక్రమంలో విఘ్నేశ్వర స్వామి యూత్ అసోసియేషన్ సభ్యులు సల్వాల కిరణ్, చెలుపూరి రాజు, బొమ్మనవేన వినాయక్, లెంకలపల్లి సురేశ్, సల్వాల సుధాకర్, పెండ్యాల సుధాకర్, బొమ్మనవేన సుధాకర్, గోపు రమేష్, బొమ్మనవేన సాత్విక్, సల్వాల రాకేశ్, గణబోయిన ధనుష్, ఆరిష్, పంజాల సంపత్, కందుగుల రాజయ్య, గోపు అశోక్, పొడల శ్రీను, సింగనవేన అక్షిత్, మర్రిపల్లి శివమణి, బాసవేన వినోద్, బొమ్మనవేన సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణపై తీవ్రంగా ఎల్ నినో ఎఫెక్ట్..

## తాగు నీటికే తొలి ప్రాధాన్యత:

"ఎల్ నినో వల్ల వర్షాలు పడక రాష్ట్రంలోని రిజర్వాయర్లలో నీటి నిల్వ తగ్గింది. గతేడాది ఇదే సమాయనికి శ్రీశైలంలో 153 టీఎంసీలు ఉన్నాయి. ఇప్పుడు శ్రీశైలం ప్రాజెక్టులో కేవలం 61 టీఎంసీలే ఉన్నాయి. నాగార్జున సాగర్?లో గతేడాది 174 టీఎంసీలు ఉంటే.. ఇప్పుడు 44 టీఎంసీలే ఉన్నాయి. శ్రీరామ్ సాగర్?లో గతేడాదితో పోలిస్తే 34 టీఎంసీలు తక్కువగా ఉన్నాయి. గత ఏడాది ఈ సమయానికి కృష్ణా గోదావరి బేసిన్‌లో 500 టీఎంసీల నీరుంటే, ఇప్పుడు 240 టీఎంసీల నీరే ఉంది.. గత ఏడాదికన్నా సగానికి నీరు తగ్గిపోయింది" అని తెలిపారు.

### తాగు నీటి అవసరాలకే తొలి ప్రాధాన్యం:

ఎల్ నినో పరిస్థితుల దృష్ట్యా సాగు నీటికే ప్రభుత్వం తొలి ప్రాధాన్యత ఇస్తోందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. తాగు నీటి అవసరాలు తీరాకే సాగు నీరు విడుదల చేస్తామని స్పష్టం చేశారు. నీరు తక్కువగా ఉన్న కొన్ని ప్రాజెక్టుల నుంచి విడుదల వాయిదా వేశామన్నారు. పంట కీలక దశలో ఉన్నప్పుడు నీరు అందకపోతే రైతులకు నష్టం జరుగుతుందని అన్నారు. కృష్ణా, గోదావరి పరివాహక ప్రాంతాల్లో స్థానిక ఆయకట్టు 48.55 లక్షల ఎకరాలు అని తెలిపారు.

ఎల్ నిన్ పరిస్థితుల దృష్ట్యా ఆరుతడి పంటలు పరశీలించాలని రైతులకు తెలియజేశామన్నారు. ప్రాజెక్టులో నీటి నిల్వ పరిస్థితులను శివమ్ కమిటీ పరిశీలిస్తోంది. రైతులకు ముందుగానే వాస్తవాలు తెలియజేస్తున్నామని చెప్పారు. జలాశయాల్లో నీటి నిల్వను ప్రతి మంగళవారం రైతులకు తెలియజేస్తున్నామని తెలిపారు.

### యాసంగి సాగుకు ఇప్పటి నుంచే ప్రణాళికలు:

ఎల్ నినో పరిస్థితుల దృష్ట్యా యాసంగి సాగుకు ఇప్పటి నుంచే ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. నీటిని పొదుపుగా వాడే సాగు పద్ధతులను వేగవంతం చేస్తున్నామని చెప్పారు. నీటి ప్రవాహం పెరిగితే విడుదలకు ప్రణాళికను మారుస్తామని పేర్కొన్నారు. రైతులు పంటలు వేసే ముంద నీటి నిల్వల గురించి తెలుసుకోవాలని సూచించారు.

## హైకోర్టు తీర్పు..

## కాంగ్రెస్ పార్టీకి చెంపదెబ్బ:

మొదటి పేజీ తరువాయి

మిగిలిన 8 మందిపైనా అనర్హత వేటు పడేవరకు పోరాటం కొనసాగిస్తాం. ఖైరతాబాద్ ఉపఎన్నికలో బీఆర్ఎస్ పార్టీ జెండా ఎగురవేస్తుంది. అధికారం ఉందని విర్రవీగితే ఎదురుదెబ్బలు తప్పవు. ఫిరాయింపు ఎమ్మెల్యేలు ఏ పార్టీలో ఉన్నారో చెప్పుకోలేని పరిస్థితి" అని కౌశిక్‌రెడ్డి వ్యాఖ్యానించారు.

## రేవంత్.. మా ఆస్తులు తీసుకుని రూ.వెయ్యి కోట్లు ఇవ్వండి: కేటీఆర్

మొదటి పేజీ తరువాయి

హైదరాబాద్: బీఆర్ఎస్ నాయకత్వాన్ని ఇబ్బంది పెట్టాలనేదే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని మాజీ మంత్రి కేటీఆర్ అన్నారు. మ్యానిఫెస్టో అమలుపై కాకుండా బీఆర్ఎస్ నేతలను టార్గెట్ చేశారని ఆరోపించారు. ఫార్ములా ఈ-రేస్ కేసులో నాంపల్లి ఏసీబీ ప్రత్యేక కోర్టులో విచారణకు హాజరైన అనంతరం మీడియాతో కేటీఆర్ మాట్లాడారు.

"కేసీఆర్ కుటుంబం రూ.లక్ష కోట్లు కొల్లగొట్టినట్లు సీఎం రేవంత్‌రెడ్డి (=వఝుత్ష్ట్ర =వ౦౦౦వ) ఆరోపణలు చేశారు. ఆయనకు ఆఫర్ ఇస్తున్నా.. మా ఆస్తులు తీసుకుని రూ.వెయ్యి కోట్లు ఇవ్వండి. ఎక్కడ సంతకం పెట్టమంటే అక్కడ పెడతా. రూ.లక్ష కోట్లలో మిగిలిన రూ.99 వేల కోట్లతో పథకాలు అమలు చేయండి. పెట్టుబడులు తెచ్చేందుకు ప్రయత్నిస్తే మాపై కేసులు పెట్టారు. హైదరాబాద్‌కు 70 కి.మీ దూరంలో అప్పట్లో ఎకరా రూ.5లక్షల చొప్పున కేసీఆర్ భూమి కొన్నారు. వెయ్యి ఎకరాలు ఆయన దోచుకున్నట్లు గతంలో అసత్య ప్రచారం చేశారు. ఇటీవల 67 ఎకరాలే ఉన్నట్లు అసెంబ్లీలో రేవంతే చెప్పారు. ఎన్ని కేసులు పెడతారో పెట్టుకోండి.. ఏం చేయలేరు" అని కేటీఆర్ అన్నారు.

## కేసీఆర్ ఫామ్‌హౌస్ పరిసరాల్లో రెండోరోజు ముగిసిన సర్వే

ఎర్రవల్లి: సిద్దిపేట జిల్లా మర్కూక్ మండలం ఎర్రవల్లి(లోని మాజీ సీఎం కేసీఆర్



ఫామ్‌హౌస్ పరిసర భూముల్లో రెండో రోజు క్షేత్ర స్థాయి సర్వే జరిగింది. ఎర్రవల్లి, వెంకటాపూర్, వరదరాజపూర్ గ్రామాల సరిహద్దులో 325 సర్వే నెంబరులోని 388 ఎకరాల భూములకు సంబంధించి సర్వే చేశారు. గురువారం.. మూడు గ్రామాల సరిహద్దు భూములను గుర్తించిన అధికారులు మార్కింగ్ చేశారు. సర్వే నెం. 325లోని 388 ఎకరాల భూములపై ఆరా తీసి.. సర్వే నెంబర్లు, గతంలో రైతుల పేర్లపై వివరాలు సేకరించారు. ఏడీ సుదర్శన్ రాథోడ్, డీఐ సేవియ నాయక్ ఆధ్వర్యంలో నాలుగు ప్రత్యేక బృందాలు సర్వే ప్రక్రియ చేపట్టాయి. ప్రస్తుత రెవెన్యూ రికార్డులపై దృష్టి సారించిన అధికారులు.. వివరాలను నివేదిక రూపంలో సిద్ధం చేస్తున్నారు.

## 22ఏ సమస్యల పరిష్కారానికి హైలెవల్ కమిటీ ఏర్పాటు

హైదరాబాద్: 22ఏ భూముల సమస్యల పరిష్కారానికి తెలంగాణ ప్రభుత్వం హైలెవల్ కమిటీని ఏర్పాటు చేసింది. ముగ్గురు అధికారులతో దీన్ని నియమించింది. కమిటీ ఛైర్మన్‌గా సీసీఎల్ఏ కమిషనర్, సభ్యులుగా న్యాయశాఖ కార్యదర్శి, స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ ఐజీ ఉంటారు.

## మైనర్‌పై గ్యాంగ్‌రేప్..

## మృతదేహాన్ని పీక్కుతిన్న కుక్కలు

మొదటి పేజీ తరువాయి

తర్వాత ఆమెను కత్తితో పొడిచి చంపేసి, పొలాల్లోకి విసిరేశారని వెల్లడించారు. ఉత్తర దిల్లీలోని స్వరూప్ నగర్ ప్రాంతంలో సెప్టెంబర్ 13న మృతదేహాన్ని గుర్తించారు. మొదట అది అమ్మాయిదో, అబ్బాయిదో గుర్తించలేని విధంగా కుళ్లిపోయిన స్థితిలో కనిపించింది. ఒక చేయి శరీరం నుంచి వేరు పడిందని.. శరీర భాగాలను కుక్కలు పీక్కుతిన్నట్లు అధికారులు ప్రాథమికంగా వెల్లడించారు.

### యూట్యూబర్ వైష్ణవి భర్త దారుణ హత్య

ఆ బాలిక ఇంటి నుంచి వెళ్లి రోజులు గడుస్తున్నా.. కుటుంబ సభ్యులనుంచి ఎలాంటి ఫిర్యాదు అందకపోవడం గమనార్హం. ఆమె తరచుగా ఇంటినుంచి బయటకు వెళ్లి, రోజుల తరబడి రాదని కుటుంబ సభ్యులు చెప్పినట్లు పోలీసులు వెల్లడించారు. స్థానికులు అందించిన సమాచారం ఆధారంగా మృతదేహం ఉన్న ప్రాంతానికి పోలీసులు వెళ్లారు. పోక్సోయాక్ట్ కింద కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు (ఐవశ్రీష్త్రఱ ష్ట్రఉఅష్ట్రత్ఝజూవ ఎబతీఎవతీ). సమీపంలోని సీసీటీవీ ఫుటేజీని విశ్లేషించగా.. ఒక దగ్గర టెంపోను గుర్తించారు. దాని ఆధారంగా నలుగురు నిందితులను అదుపులోకి తీసుకున్నారు. వారిలో ముగ్గురు మైనర్లు. వారి నుంచి కత్తులను స్వాధీనం చేసుకున్నారు. అసలు ఆరోజు ఏం జరిగిందనే దానిపై పోలీసులు పూర్తి ఆధారాలు సేకరిస్తున్నారు.

## ఓటు చోరీ.. ప్రభుత్వం చోరీ..

మొదటి పేజీ తరువాయి

భాజపా, కేంద్ర ఎన్నికల సంఘంపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ తీవ్ర విమర్శలు చేశారు. పశ్చిమ బెంగాల్‌లో జరగనున్న ఉప ఎన్నికల్లో టీఎంసీ గ్రూప్‌లు.. ఆ పార్టీ పేరు, ఎన్నికల గుర్తును వాడకుండా ఈసీ ఇచ్చిన ఆదేశాలను తప్పుబట్టారు. ప్రజా తీర్పును రక్షించడమే ఎన్నికల సంఘం బాధ్యత అన్నారు. కానీ దానికి వ్యతిరేకంగా అది ప్రజల తీర్పును తారుమారు చేసే శక్తులకు సహకరిస్తోందని దుయ్యబట్టారు. పార్టీలను విడగొట్టి.. ఎన్నికల గుర్తును లాక్కోవడం ఈసీ, భాజపాలకు అలవాటైపోయిందన్నారు.

'మొదట శివసేన, ఆ తర్వాత ఎన్సీపీ.. ఇప్పుడు తృణమూల్ కాంగ్రెస్ . ప్రతిసారీ ఇదే పద్ధతి. ఒక పార్టీని చీల్చడానికి భాజపా, ఎన్నికల సంఘం (జుజ) చేతులు కలుపుతాయి. ఆ తర్వాత దాని ఎన్నికల గుర్తును లాగేసుకుంటాయి. ఒక పార్టీ మొత్తాన్నే దొంగలించగలిగినప్పుడు, కోట్లాది మంది భారతీయుల ఓట్లను కూడా చోరీ చేయడంలో ఆశ్చర్యం లేదు. ఓటు దొంగలు, ప్రభుత్వ దొంగలు.. ఇప్పుడు పార్టీల దొంగలుగా మారారు. ఈ చర్యలు మన ప్రజాస్వామ్య పతనానికి చిహ్నాలుగా మారాయి. పార్టీని కాపాడుకోవాలనే ఈ పోరాటం కేవలం మమతా బెనర్జీది మాత్రమే కాదు. ఇది స్వేచ్ఛాయుత, నిష్పక్షపాత ఎన్నికలు కోరుకునే ప్రతి రాజకీయ పార్టీ, ప్రతి ఓటరు పోరాటం' అని రాహుల్ గాంధీ పేర్కొన్నారు.

## పుట్టిన బిడ్డకు బంగారు ఉంగరం..

మొదటి పేజీ తరువాయి

జూన్ 22 నుంచి పుట్టిన ప్రతి చిన్నారికీ ఈ పథకాన్ని వర్తింపజేయనున్నారు. ఇప్పటికే 1.28 లక్షల ఉంగరాలను ప్రభుత్వం సిద్ధం చేసినట్లు సమాచారం.

అయితే, ఉప ఎన్నికలు జరగనున్న మదురాంతకం, ధారాపురం నియోజకవర్గాల్లో మాత్రం ఈ పథకం అమలుకు తాత్కాలిక బ్రేక్ పడనుంది. ఉచిత అల్పాహార పథకం విస్తరణకు మాత్రమే ఎన్నికల సంఘం నుంచి రాష్ట్ర ప్రభుత్వం అనుమతి పొందిందని, బంగారు ఉంగరం పథకానికి అనుమతి లేదని ఈసీ వర్గాలు తెలిపాయి. ప్రభుత్వ వర్గాల ప్రకారం తమిళనాడులో ఏటా 7.8 లక్షల జననాలు నమోదవుతాయి. వాటిలో దాదాపు 4.2 లక్షల మంది ప్రభుత్వ ఆస్పత్రుల్లో జన్మించినవారే. వారందరికీ ఈ పథకాన్ని వర్తింపజేయనున్నారు.

## దుగరాజపట్నంలో గ్రీన్‌ఫీల్డ్ షిప్‌యార్డ్..

మొదటి పేజీ తరువాయి

అమరావతి: దుగరాజపట్నంలో గ్రీన్‌ఫీల్డ్ షిప్‌యార్డ్ ఏర్పాటుకు మజగాన్ డాక్ షిప్‌బిల్డర్స్ లిమిటెడ్ (ఎండీఎల్)తో రాష్ట్ర ప్రభుత్వం కీలక ఒప్పందం కుదుర్చుకుంది. సీఎం చంద్రబాబు (జష్ట్రఉఅఎత్ఝఏఎబ) సమక్షంలో ఎంవోయూ జరిగింది. షిప్‌యార్డ్ కోసం వచ్చే ఐదేళ్లలో ఎండీఎల్ రూ.15వేల కోట్ల పెట్టుబడి పెట్టనుంది. దీని ద్వారా ప్రత్యక్షంగా, పరోక్షంగా 45వేల మందికి ఉపాధి అవకాశాలు లభించనున్నాయి.

ఏటా 12 లక్షల టన్నుల భారీ నౌకల నిర్మాణ సామర్థ్యంతో షిప్‌యార్డ్ నిర్మాణం చేపట్టనున్నారు. ట్యాంకర్లు, బల్క్ క్యారియర్లు, కంటైనర్లు, ఎల్ఎన్‌జీ నౌకల నిర్మాణానికి సన్నాహాలు చేస్తున్నారు. దేశీయ అవసరాలతో పాటు అంతర్జాతీయ మార్కెట్ల కోసం నౌకల నిర్మాణం జరగనుంది. షిప్ బిల్డింగ్‌తో పాటు అనుబంధ మెరైన్ ఇంజినీరింగ్, లాజిస్టిక్స్ తదితర రంగాల్లో పెద్దఎత్తున ఉపాధి, పెట్టుబడులు వచ్చే అవకాశం ఉంది. ఈ కార్యక్రమంలో మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి, ఏపీ మారిటైమ్ బోర్డు ఛైర్మన్ దామచర్ల సత్య, ఎండీఎల్ సీఎండీ జగన్‌మోహన్, విశాఖపట్నం పోర్ట్ అథారిటీ ఛైర్మన్ జస్మీత్‌సింగ్ బింద్రా, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## ఆర్టీసీలో గుర్తింపు సంఘం ఎన్నికల షెడ్యూల్ విడుదల

మొదటి పేజీ తరువాయి

గుర్తింపు ఇలా..: ఆర్టీసీలో అనేక కార్మిక సంఘాలు ఉన్నప్పటికీ ఎన్నికల్లో గెలిచిన సంఘాలనే గుర్తింపు సంఘంగా పరిగణిస్తారు. ఈ గుర్తింపు సంఘాలు రీజియన్, రాష్ట్రస్థాయిలో ఉంటాయి. రెండింటికీ వేర్వేరు బ్యాలెట్ పత్రాలతో ఎన్నికలు నిర్వహిస్తారు. కార్మికుల వేతనాలు, బోనస్‌లు, డీఏలు, సర్వీస్ నిబంధనలు తదితర సమస్యలపై సంస్థ యాజమాన్యం ప్రభుత్వంతో చర్చలు జరిపే చట్టబద్ధమైన హక్కు ఈ సంఘానికే ఉంటుంది. కార్మికుల తరఫున ఒప్పందాలు చేసుకోవడంలోనూ గుర్తింపు సంఘం కీలకంగా వ్యవహరిస్తోంది. రీజియన్‌లో పనిచేసే అధికారి స్థాయి మినహా మిగిలిన ఆర్టీసీ ఉద్యోగులు, కార్మికులందరికీ ఓటు హక్కు ఉంటుంది. 2018లో ఈ ఎన్నికలు జరగాల్సి ఉండగా అప్పటి ప్రభుత్వం నిర్వహించలేదు.

## సుప్రీంకోర్టుకు వెళ్లే ఆలోచనలేదు: దానం నాగేందర్

హైదరాబాద్: అనర్హత వేటు వేస్తూ తెలంగాణ హైకోర్టు ఇచ్చిన తీర్పుపై దానం నాగేందర్ స్పందించారు. న్యాయస్థానం తీర్పు అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. హైకోర్టు తీర్పును స్వాగతిస్తున్నా.. సుప్రీంకోర్టుకు వెళ్లే ఆలోచన లేదని తెలిపారు. "ప్రజా క్షేత్రంలో, ఎన్నికల్లోనే కొట్లాడుతాం. ఎన్నికల్లో పోరాడటం నాకు కొత్త కాదు. పోరాటాలు చేసే ఈ స్థాయికి వచ్చా. ఎన్నికలు వస్తే.. ప్రజా క్షేత్రంలో పోరాడుతా.. విజయం సాధిస్తా" అని దానం తెలిపారు.

# సేవలో ముందంజ ప్రచారంలో వెనకంజ

- చిన్నారుల కోసం తన వంతు సహాయం!
- పదవి లేకున్నా సేవ ఆగలేదు
- కలకోట పాఠశాల విద్యార్థులకు స్టీల్ గ్లాసులు అందించిన మాజీ సర్పంచ్ ఎస్.కె. వజీర్

**బోనకల్, ఖమ్మం జిల్లా, జనసముద్రం న్యూస్ ప్రతినిధి, శుక్రవారం, సెప్టెంబరు 18 :-**

చిన్నారుల సంక్షేమం కోసం తనవంతు సహాయం అందించాలనే తపన.. పాఠశాలల్లో విద్యార్థులకు అవసరమైన వస్తువులను సొంత ఖర్చుతో సమకూర్చడం, చేసిన సేవకు ప్రచారం కోరుకోకుండా ముందుకు సాగడం, రావినూతల మాజీ సర్పంచ్ షేక్ వజీర్ (ఎస్.కె. వజీర్) సేవాభావానికి నిదర్శనంగా నిలుస్తోంది. పదవిలో ఉన్న సమయంలోనే కాకుండా పదవి ముగిసిన తర్వాత కూడా విద్యార్థుల అవసరాలను గుర్తించి తనవంతు సహకారం అందిస్తున్నారు. మండలంలోని కలకోట గ్రామంలోని ఎంపీపీఎస్ హెచ్‌డబ్ల్యూ పాఠశాలలో శుక్రవారం నిర్వహించిన కార్యక్రమంలో 65 స్టీల్ గ్లాసులను విద్యార్థులకు అందజేశారు. ప్రీ-ప్రైమరీ, ప్రాథమిక పాఠశాల విద్యార్థులు అల్పాహార సమయంలో రాగిజావ, పాలు తీసుకునేందుకు వీలుగా ఈ గ్లాసులను అందించారు. విద్యార్థుల అవసరాన్ని గుర్తించి



సొంత ఖర్చుతో గ్లాసులు అందించడం పట్ల ఉపాధ్యాయులు, విద్యార్థులు వజీర్‌ను అభినందించారు.

చిన్నారులంటే ప్రత్యేక అభిమానం ఎస్.కె. వజీర్‌కు చిన్నారులంటే ప్రత్యేక అభిమానం ఉందని స్థానికులు తెలిపారు. విద్యార్థుల ముఖాల్లో చిరునవ్వు చూడటమే తనకు సంతృప్తినిస్తుందని ఆయన చెబుతుంటారని పేర్కొన్నారు. పాఠశాల విద్యార్థులు కోరినప్పుడు స్పందిస్తూ వాలీబాల్, బంతులు, బ్యాడ్మింటన్ తదితర క్రీడా సామగ్రిని కూడా అందిస్తున్నారని తెలిపారు. చుట్టుపక్కల గ్రామాల్లోని పాఠశాలల్లో విద్యార్థులకు రాగిజావ, పాలు అందించే సమయంలో ఇబ్బందులు లేకుండా గ్లాసులు, ప్లేట్లు తదితర సామగ్రిని సొంత ఖర్చుతో అందిస్తున్నారని చెప్పారు. పాఠశాలలకు వెళ్లి విద్యార్థుల అవసరాలను తెలుసుకుని, తనకు సాధ్యమైన సహాయం చేయడం ఆయన సేవా దృక్పథానికి నిదర్శనమని ఉపాధ్యాయులు పేర్కొన్నారు.

ప్రచారం కాదు. సేవే ముఖ్యం

సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టినా వాటిని ప్రచారం చేసుకోవడానికి ఎస్.కె. వజీర్ ఆసక్తి చూపరని స్థానికులు తెలిపారు. "సహాయం చేయడం మన బాధ్యత.. దానికి ప్రచారం అవసరం లేదు" అనే భావనతో సేవా కార్యక్రమాలను కొనసాగిస్తున్నారని చెప్పారు. రాజకీయ పదవి ఉన్నప్పుడే కాకుండా మాజీ సర్పంచ్‌గా బాధ్యతలు ముగిసిన తర్వాత కూడా ప్రజలకు, ముఖ్యంగా పాఠశాల విద్యార్థులకు తనవంతు సహకారం అందించడం అభినందనీయమన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు అందించే చిన్న సహాయం కూడా వారి దైనందిన జీవితంలో ఎంతో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు.

ఘనంగా సన్మానం

ఈ కార్యక్రమానికి ఎంఈఓ దామాల పుల్లయ్య, కలకోట కాంప్లెక్స్ హెచ్ఎం దాసరి సునీల్‌కుమార్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఉపాధ్యాయులు ప్రీతి, అంజమ్మ, ఆంజనేయులు, విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ ఎస్.కె. వజీర్‌ను ఎంఈఓ, పాఠశాల ఉపాధ్యాయులు శాలువాతో సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా ఎంఈఓ దామాల పుల్లయ్య మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల సంక్షేమానికి దాతలు అందించే సహకారం ఎంతో విలువైనదని అన్నారు. విద్యార్థుల అవసరాన్ని గుర్తించి సొంత ఖర్చుతో 65 స్టీల్ గ్లాసులు అందించిన ఎస్.కె. వజీర్‌ను అభినందించారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు ప్రభుత్వ పాఠశాలలపై సమాజంలో మరింత బాధ్యతను పెంచుతాయని పేర్కొన్నారు. పదవి ఉన్నా లేకున్నా.. విద్యార్థుల అవసరాల కోసం ముందుకు వస్తూ సేవ చేయడం సమాజానికి ఆదర్శంగా నిలుస్తోందని పలువురు కొనియాడారు.

# కోహెడ బాడుగుల చెరువుకు 2 కోట్ల 40 లక్షల రూపాయలు మంజూరు

- రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ కు కృతజ్ఞతలు తెలిపిన మండల కాంగ్రెస్ అధ్యక్షుడు శెట్టి సుధాకర్

**జన సముద్రం న్యూస్, కోహెడ సెప్టెంబర్ 18: ( కోహెడ ప్రసాదరావు)**

సిద్దిపేట జిల్లా కోహెడ లోని బాడుగుల చెరువుకు 2- 40 రూపాయలు మంజూరు చేసినందుకు గాను మండల కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి ఆ పార్టీ మండల శాఖ అధ్యక్షులు శెట్టి సుధాకర్ పటేల్ హర్షం వ్యక్తం చేశారు. స్థానిక శాసన సభ్యులు రాష్ట్ర రవాణా శాఖ, బీసీ సంక్షేమ సంఘం శాఖా మాత్యులు పొన్నం ప్రభాకర్ తెలంగాణ రాష్ట్ర పర్యాటక శాఖ మాత్యులు జూపల్లి కృష్ణారావు రావు తాము కోరిందే తడవుగా మంజూరి ఇచ్చారని,ఈ సందర్భంగా ఇరువురు మంత్రులకు ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా శెట్టి




సుధాకర్ మాట్లాడుతూ, కోహెడ మండల కేంద్రంలోని బాడుగుల చెరువును హుస్నాబాద్ నియోజకవర్గంలో ఉన్న ఎల్లమ్మ చెరువు తరహాలో పర్యాటకంగా ప్రాంతంగా తీర్చిదిద్దాలని తాము కోరామని వివరించారు. ఇటీవల కోహెడ మండలంలోని ఆయా గ్రామాల్లో సందర్శనకు వచ్చిన సందర్భంలో తన సహచర మంత్రివర్యులు జూపల్లి కృష్ణారావు తో మాట్లాడి కోహెడ మండల కేంద్రంలోని బాడుగుల చెరువు అభివృద్ధి, నీటి నిల్వ చేసేందుకు అనువైన ఆ స్థితిని కల్పించడం అలాగే సుందరీకరణకు గాను నిధులు కేటాయించాలని రాష్ట్రమంత్రి పొన్నం ప్రభాకర్ కోరడం జరిగిందని అన్నారు. అదేవిధంగా హుస్నాబాద్ నియోజకవర్గం అభివృద్ధికి అహర్నిశలు శ్రమిస్తున్న పొన్నం ప్రభాకర్ రానున్న రోజుల్లో సైతం కోహెడ మండలం అభివృద్ధి పథంలో ముందుకు పోతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు . కోహెడ మండలం తంగళ్లపల్లి గ్రామంలో రెండు వందల కోట్ల రూపాయలతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ మంజూరీ చేయించి, రాబోయే విద్యా సంవత్సరంలో స్కూల్ ప్రారంభించే దిశగా పనులు వేగంగా నడుస్తున్నాయని వివరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ బందెల సుజాత బాలకిషన్, సర్పంచ్ ల ఫోరమ్ కన్వీనర్ కరివేద చంద్రారెడ్డి,మాజీ సర్పంచ్ లు కర్ర రవీందర్, దొమ్మాట జగన్ రెడ్డి, బీమ్ రెడ్డి మల్లారెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బండిపెల్లి నారాయణ గౌడ్, బోయిని జయరాజు,వేల్పుల వెంకటస్వామి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ దూలం శ్రీనివాస్ గౌడ్,ఎస్సీ సెల్ జిల్లా నాయకులు చింతకింది శంకర్,చెప్యాల రవీందర్, మల్లయ్య,సంతోష్ రెడ్డి,ముంజ శ్రీనివాస్,రవీందర్,

# రామాలయంలో ప్రధాని మోడీకి ఆశీస్సుల దీపం వెలిగించిన కార్యకర్తలు

- ప్రధాని ఘనంగా జన్మదిన వేడుకలు
- మిన్నంటిన సంబరాలు

**జన సముద్రం న్యూస్, కోహెడ సెప్టెంబర్ 18: ( కోహెడ ప్రసాదరావు)**

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జన్మదినం అలాగే ఆయన ప్రజాజీవితంలో వివిధ హోదాల్లో పనిచేసి 25 సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా జాతీయ పార్టీ నెలరోజుల పాటుగా ఇచ్చిన సేవా సంపర్క్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా పలు కార్యక్రమాలను నిర్వహించినట్లు బిజెపి జిల్లా కార్యదర్శి ఖమ్మం వెంకటేశం తెలిపారు. సిద్దిపేట జిల్లా కోహెడ మండల కేంద్రంలోని సీతారామచంద్రస్వామి, పార్వతి రాజరాజేశ్వర స్వామి వారల దేవస్థానం హరిహర క్షేత్రంలో




గురువారం రాత్రి 7 గంటల సమయంలో బిజెపి కార్యకర్తలతో కలిసి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కి ఆశీస్సుల దీపం వెలిగించారు.

బిజెపి మండలశాఖ, బిజెపి మహిళమోర్చా సభ్యులతో కలిసి ప్రధాని మోడీ కి ఆశీస్సుల దీపం వెలిగించి భగవంతుని ఆశీర్వాదంతో మరింతగా అంటే ఉండాలని ప్రార్థించినట్లు తెలిపారు.దేశ ప్రగతిని మార్చేలా పనిచేసే సంకల్పాన్ని మోదీ కి ప్రసాదించాలని భగవంతుని వేడుకున్నట్లు తెలిపారు.

కోహెడ ఎస్బిఐ బ్యాంక్ రోడ్డులో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జన్మదిన వేడుకలు కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ ప్రాంతంలో ప్రధాని మోడీని పొగుడుతో చేసిన నినాదాలు మిన్నంటేనాయి.

ఈ కార్యక్రమంలో ఖమ్మం వేంకటేశం, జాలిగం రమేష్, పెర్యాల సాగర్ రావు, గుగ్గిళ్ల శ్రీనివాస్-లత,బండ జగన్ యాదవ్, నాగు అజయ్, బత్తిని మంజులరమేష్, బండ సుమన్-స్వప్న, రామంచ రాంచంద్రరెడ్డి, కొండబత్తిని సతీష్, నరాల శ్రీకాంత్, కట్ట ప్రవీణ్, బత్తిని రమేష్, తడకల అజయ్ రెడ్డి, ముంజ సాగర్, తలారి సుధాకర్, పొన్నాల సాగర్, పందిపల్లి రవితేజ, పేసరు శ్రీకాంత్,శివ, మహిళలు శ్రవంతి, మిట్టపల్లి విమల, జెట్టి లచ్చవ్వ,ప్రమీల, వడ్డేపల్లి కనకవ్వ, ఎగుర్ల కనకవ్వ, నల్లూరి అరుణ, చందన, కచ్చూ స్వరూప, నందన, వెల్దండి సత్తవ్వ, బిజెపి జిల్లా మండల గ్రామ బాద్యులు మహిళలు స్థానిక బిజెపి వార్డు సభ్యులు పాల్గొన్నారు.

# రైతు సంఘం జాతీయ మహాసభలకు సహకరించండి...

- రైతు సంఘం జాతీయ నాయకులు జూలకంటి రంగారెడ్డి..

**దామరచర్ల మండలం. సెప్టెంబర్ 18. (జనసముద్రం న్యూస్):**

నవంబర్ 15వ తేదీ నుండి 18వ తేదీ వరకు నల్లగొండ జిల్లా కేంద్రంలో జరిగే జాతీయ రైతు సంఘం మహాసభలను విజయవంతం చేయాలని అందుకు రైతాంగం పెద్దఎత్తున ఆర్థికసాయం అందించాలని కోరుతూ దామరచర్ల మండల కేంద్రంతో పాటుగా మండల పరిధిలోని వాడపల్లి గ్రామంలో రైతు సంఘం జాతీయ నాయకులు జూలకంటి రంగారెడ్డి పర్యటించారు,ఇట్టి సందర్భంగా రైతులతో ఆయన మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతు పండించిన పంటకు కనీస మద్దతు ధర ఇవ్వకుండా జీవితాలతో చెలగాటమాడుతున్నాయని విమర్శించారు,మహాసభలకు దేశంలోని వివిధ రాష్ట్రాల నుండి రైతు ప్రతినిధులు హాజరవుతున్నారని దేశంలోని ఆయా రాష్ట్రాల్లో రైతులు పడే ఇబ్బందులను చర్చిస్తారని వాటికి



పరిష్కార మార్గాలను రూపొందిస్తూ అనేక ఉద్యమాలకు రూపకల్పన చేస్తామని వివరించారు,ఇట్టి సందర్భంగా నల్లగొండ పట్టణంలో నవంబర్ 15వ తేదీన భారీ బహిరంగ సభ జరగనున్నట్టు అందులో రైతులే కాక మధ్యతరగతి ప్రజలు రైతుకూలీలు,ప్రజలు వేల సంఖ్యలో పాల్గొనాలని రైతుల సమస్యలతో పాటు కౌలురైతుల గురించి చర్చించి వారికి న్యాయం జరిగే చట్టాల కోసం మహాసభ నిర్ణయం తీసుకుంటామని రైతుల సమస్యలను పట్టించుకోని ప్రభుత్వాలకు,పాలకులకు రైతులు సరైన సమయంలో గుణపాఠం చెబుతారని అన్నారు.ఇట్టి కార్యక్రమంలో సీఐటీయూ రాష్ట్ర నాయకులు డబ్బికార్ మల్లేష్,రైతుసంఘం మండల అధ్యక్షులు మాలోతు వినోద్ నాయక్,సీఐటీయూ నాయకులు దయానంద్,సీపీఐ(ఎం) వాడపల్లి నాయకులు ఖాజామోయినుద్దీన్,రవి,పిచ్చయ్య,హనుమంతు తదితరులు పాల్గొన్నారు.

# పెద్దబీరవల్లి మత్స్య పారిశ్రామిక సహకార ఎన్నికల్లో గొడుగు క్రిష్ణ ప్యానెల్ ఘన విజయం

- నూతన అధ్యక్షుడిగా పిట్టల నాగేశ్వరరావు
- కార్యదర్శిగా రెడ్డిబోయిన వీరబాబు ఎన్నిక

**బోనకల్, ఖమ్మం జిల్లా, జనసముద్రం న్యూస్, ప్రతినిధి, సెప్టెంబర్ 18:**

మండల పరిధిలోని పెద్దబీరవల్లి మత్స్య పారిశ్రామిక సహకార సంఘానికి గురువారం జరిగిన ఎన్నికల్లో గొడుగు క్రిష్ణ ప్యానెల్ విజయఢంకా మోగించింది. 9 మంది డైరెక్టర్లకు గానూ ఈ కూటమి 9 మంది డైరెక్టర్లను ఏకపక్షంగా గెల్చుకుంది. ఒక ఎస్సీ డైరెక్టర్ ముందే ఏకగ్రీవం కాగా మిగిలిన 8 మంది డైరెక్టర్లకు గురువారం ఎన్నికల అధికారి నిర్వహించిన ఎన్నికల్లో 66 మంది మత్స్య పారిశ్రామిక సహకార సంఘ సభ్యులు తమ ఓట్లను ఉపగించుకోగా అందులో 2 ఓట్లు చెల్లనివి గుర్తించారు. అనంతరం లెక్కింపు మాత్రం ఉత్కంఠభరితంగా సాగింది. పిట్టల నరేష్ ప్యానెల్, గొడుగు క్రిష్ణ ప్యానెల్ తీవ్ర పోటీ పడగా 9 మంది డైరెక్టర్లను గొడుగు క్రిష్ణ ప్యానెల్ పూర్తి మెజార్టీ



సాధించి నూతన మత్స్య పారిశ్రామిక సహకార సంఘాన్ని కైవసం చేసుకున్నారు. అనంతరం నూతన కమిటీని ఎన్నుకున్నారు, మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షుడిగా పిట్టల నాగేశ్వరావు( డ్రైవర్ ) తండ్రి అనంతులు ఎన్నికవ్వగా, ఉపాధ్యక్షుడిగా బూసి వెంకటేశ్వర్లు ఎన్నికయ్యారు, సంఘం కార్యదర్శిగా రెడ్డిబోయిన వీరబాబు, డైరెక్టర్లుగా గొడుగు కృష్ణ, పులగం వెంకటకృష్ణ, కొరివి సుబ్బారావు, చట్టు శ్రీను, పిట్టల జీవరాజు, నాగటి లక్ష్మీనారాయణలు నూతన పాలక వర్గ సభ్యులుగా ఎన్నుకోబడ్డారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్షుడు నాగేశ్వరరావు మాట్లాడుతూ... ప్రభుత్వం నుంచి మత్స్య కార్మికులకు అందవలసిన సంక్షేమ పథకాలను అందించేందుకు కృషి చేస్తానన్నారు. భవిష్యత్తులో సంఘాన్ని అందరి సహకారంతో అభివృద్ధి చేస్తామని తెలిపారు.

# ఆత్మ (వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ) ఆధ్వర్యంలో రైతులకు శిక్షణా కార్యక్రమం

**బోనకల్, ఖమ్మం జిల్లా, జనసముద్రం న్యూస్ ప్రతినిధి, శుక్రవారం, సెప్టెంబర్ 18 :-**

మండల పరిధిలో ముష్టికుంట్ల గ్రామం నందు నిర్వహించిన వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ(ఆత్మ) రైతు శిక్షణా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వ్యవసాయ ఆత్మ కమిటీ చైర్మన్(మధిర) కర్నాటి రామ కోటేశ్వరరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మధిర ఏఆర్ఎస్ సైంటిస్ట్ రుక్మిణి దేవి ఈ శిక్షణ కార్యక్రమంలో రైతులకు వరి , చిల్లీ వెజిటబుల్ క్రాప్స్ లో చేపట్టవలసిన యాజమాన్య పద్ధతులు మరియు చీడపీడలు నివారణ మీద ట్రైనింగ్ ఇవ్వడం జరిగింది. ప్రస్తుత ఎల్ నినో వాతావరణ పరిస్థితుల దృష్ట్యా నీటి వినియోగం తక్కువగా ఉన్నటువంటి పంటల సాగు వైపు మొగ్గ చూపాలని రైతులను కోరారు. అదే విధంగా సహాయ వ్యవసాయ సంచాలకులు (మధిర) ఇమ్మడి వాణిశ్రీ మాట్లాడుతూ... రైతులు అధిక మోతాదులో ఎరువుల వాడకాన్ని నియంత్రించి, పంటకు అవసరమైన సిఫారసు మేరకు మాత్రమే వినియోగించడం ద్వారా మంచి దిగుబడులు పొందవచ్చు అని తెలిపారు.



అలాగే అపరాల సాగును ప్రోత్సహించాలని ఆమె కోరారు. సమగ్ర పోషక యాజమాన్యం లో రసాయన ఎరువులతో పాటు సేంద్రీయ ఎరువులు మరియు జీవన ఎరువులను సమతుల్యంగా వాడడం ద్వారా నేల సారం మరియు నేల ఆరోగ్యాన్ని మెరుగుపడుతుందని తెలిపారు. నేలలో సూక్ష్మజీవుల కార్యకలాపాలను మరియు పంట ఉత్పత్తి, నాణ్యతను పెంచుతుందని రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి పసునూరి వినయ్ కుమార్, ఎంటోమోలాజిస్ట్ నాగస్వతి, ముష్టికుంట్ల సర్పంచ్ పిల్లలమర్రి నాగేశ్వరరావు, ఆత్మ డైరెక్టర్ కందుల పాపారావు, సొసైటీ ఛైర్మన్ బి వెంకటేశ్వర్లు, ఉప సర్పంచ్ సీతయ్యా, ఏఈఓఎస్ ముష్టికుంట్ల, లక్ష్మీపురం క్లస్టర్స్ రైతులు పాల్గొన్నారు.

# విద్యార్థులు క్రీడా స్ఫూర్తితో పాల్గొనాలి : ఎంఈఓ కొమరం నాగయ్య.

**జన సముద్రం న్యూస్ ,పినపాక నియోజకవర్గం ప్రతినిధి, సెప్టెంబర్ 18.**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, పినపాక మండలం, బయ్యారం గ్రామం లోగల జిల్లా పరిషత్ పాఠశాల నందు ఈనెల 19వ తేదీన జోనల్ స్థాయి క్రీడా పోటీలను ఘనంగా నిర్వహించేందుకు విద్యాశాఖ అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. విద్యార్థుల్లో క్రీడా స్ఫూర్తిని పెంపొందించడంతో పాటు, వారిలో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసేందుకు జోనల్ స్థాయి క్రీడా పోటీలు ఎంతగానో దోహదపడతాయని, మండల స్థాయి క్రీడా పోటీలను గత కొన్ని రోజులుగా నిర్వహించుకోవడం జరిగిందని, ఈ పోటీలలో ఎంపికైన క్రీడాకారులను జోనల్ స్థాయి క్రీడా పోటీలకు ఎంపిక చేయడం జరిగిందని ఎంఈఓ కొమరం నాగయ్య తెలిపారు.పినపాక, కరకగూడెం మండలాల స్థాయి క్రీడా పోటీలలో ఎంపికైన క్రీడాకారులు 70వ స్కూల్ గేమ్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించబోయే జోనల్ స్థాయి క్రీడా



పోటీలను ఏడుళ్ళ బయ్యారం, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు క్రీడా పోటీలలో పాల్గొనాలని, క్రీడాకారులకు భోజన సౌకర్యం కల్పించడం జరుగుతుందని తెలిపారు. విద్యార్థులు క్రీడా స్ఫూర్తితో పోటీల్లో పాల్గొని తమ ప్రతిభను చాటుకోవాలని ఆయన ఆకాంక్షించారు.కావున సంబంధిత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, వ్యాయామ ఉపాధ్యాయులు, ఎంపికైన క్రీడాకారులు నిర్ణీత తేదీన సమయానికి హాజరై క్రీడా పోటీలను విజయవంతం చేయాలని కోరారు.

# నిమజ్జనం ఏర్పాట్లను పరిశీలిస్తున అధికారులు.

**జన సముద్రం ప్రతినిది పి శ్రీనివాస్.**

ఆమనగల్ సూర సముద్రం చెరువును వినాయక నిమజ్జనం ఏర్పాట్లను పరిశీలించిన డీసీపీ ఏసిపి మరియు సిఐ,ఎస్ఐ ల తో కలిసి భక్తులకు, ప్రజలకు ఇబ్బంది కల్గవద్దని మున్సిపల్ అధికారులకు చైర్మన్ పత్య నాయక్ . ఆదేశించారు.భక్తి శ్రద్ధలతో శాంతియుతంగా జరుపుకోవాలని, ఎటువంటి ఆటంకాలు కలుగచేయాకూడదని నిమర్జనంలో భక్తులు



అప్రమత్తంగా ఉండాలని తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, చైర్మన్ పత్య నాయక్ . అన్నారు... ఈ కార్యక్రమంలో, మున్సిపల్ మేనేజర్, కౌన్సిలర్స్ ముక్తాల వెంకటయ్య,ఎనమల రమేష్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కసిరెడ్డి శ్రీనివాసరెడ్డి,గుంద్రాతి కుమార్ గౌడ్,సురేష్ నాయక్,గూద్దెటి శివ, తదితరులు పాల్గొన్నారు

## ప్రభుత్వ పాఠశాలలలో అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేయాలి,

**•మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,**

**జనసముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 18, 2026:**





ప్రభుత్వ విద్యా సంస్థలను బలోపేతం చేస్తూ విద్యార్థులకు సకల సదుపాయాలతో కూడిన నాణ్యమైన విద్య అందించే దిశగా ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని చెన్నూర్ పట్టణంలో కొనసాగుతున్న వెనుకబడిన తరగతుల సంక్షేమ వసతి గృహ నిర్మాణ పనులను పరిశీలించి త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. విద్యార్థులకు సకాలంలో మెనూ ప్రకారం పౌష్టిక ఆహారం అందించాలని, విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్యాబోధన చేయాలని, వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు.అనంతరం కోటపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను మండల తహసిల్దార్ రాఘవేంద్ర తో కలిసి సందర్శించి తరగతి గదులు, మధ్యాహ్న భోజనం నాణ్యత, పరిసరాలను పరిశీలించారు. సకల సదుపాయాలతో కూడిన నాణ్యమైన విద్య అందించేందుకు ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటుందని, ఈ క్రమంలో పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెంపొందించేలా ఉపాధ్యాయులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. షెడ్యూల్డ్ కులముల సంక్షేమ బాలుర వసతి గృహాన్ని సందర్శించి భవనం శిథిలావస్థలో ఉన్నందున నూతన భవన నిర్మాణానికి స్థల పరిశీలన చేశారు. తెలంగాణ ఆదర్శ పాఠశాల, బాలికల వసతి గృహాన్ని సందర్శించి విద్యార్థుల సంఖ్య పెంపొందించేలా చర్యలు తీసుకోవాలని ఉపాధ్యాయులకు సూచించారు. విద్యార్థులకు మెనూ ప్రకారం సకాలంలో పౌష్టిక ఆహారం అందించాలని, విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించి కొనసాగుతున్న అదనపు గదులు, భోజనశాల నిర్మాణ పనులను పరిశీలించి త్వరగా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు పలు సూచనలు చేశారు. మండలంలోని నక్కలపల్లి గ్రామంలో గల జి. పి. కార్యాలయాన్ని సందర్శించి ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణలో భాగంగా చేపట్టిన హియరింగ్ ప్రక్రియ పూర్తి పారదర్శకంగా, వేగవంతంగా చేయాలని, నిర్ణీత గడువులోగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. అర్హత గల ప్రతి ఒక్కరి వివరాలు ఓటరు జాబితాలో స్పష్టంగా ఉండేలా జాబితా రూపొందించాలని తెలిపారు. ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను సందర్శించి విద్యార్థుల అభ్యాసన సామర్థ్యాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల బలోపేతంపై చెన్నైలో జాతీయ సదస్సు

**•తెలంగాణ తరపున ఫైనాన్స్ కమిషన్ సభ్యులు కాకి రంగరాజ్, ఆసీఫ్ అలీ**

**రంగారెడ్డి జిల్లా ప్రతినిది శ్రీకాంత్ గుప్తా (సెప్టెంబర్ 17) జనసముద్రం**






స్థానిక సంస్థల పాలన, ఆర్థిక వ్యవస్థను మరింత బలోపేతం చేయడంపై చెన్నైలో జాతీయ స్థాయి సదస్సు నిర్వహించారు. తమిళనాడు రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ సదస్సుకు దేశంలోని వివిధ రాష్ట్రాల ఫైనాన్స్ కమిషన్ చైర్మన్లు, సభ్యులు హాజరయ్యారు.

ఈ సందర్భంగా గ్రామ పంచాయతీలు, మున్సిపాలిటీలకు అవసరమైన నిధులు, స్థానిక సంస్థల ఆదాయ వనరుల పెంపు, ఆర్థిక నిర్వహణ, ప్రజలకు మెరుగైన సేవలు అందించడం తదితర అంశాలపై విస్తృతంగా చర్చించారు. స్థానిక సంస్థలకు మరింత ఆర్థిక స్వేచ్ఛ కల్పించడం, వాటి పనితీరును మెరుగుపరిచే మార్గాలపై వివిధ రాష్ట్రాల ప్రతినిధులు తమ అభిప్రాయాలను పంచుకున్నారు.

ఈ సదస్సులో తెలంగాణ రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ సభ్యులు కాకి రంగరాజ్, ఆసీఫ్ అలీ తెలంగాణ రాష్ట్రం తరపున పాల్గొన్నారు. తెలంగాణలోని గ్రామ పంచాయతీలు, మున్సిపాలిటీల ఆర్థిక పరిస్థితులు, నిధుల అవసరాలు, స్థానిక సంస్థల బలోపేతానికి తీసుకోవాల్సిన చర్యలపై జరిగిన చర్చల్లో వారు పాల్గొని తమ అభిప్రాయాలను వెల్లడించారు. దేశంలోని వివిధ రాష్ట్రాల ఫైనాన్స్ కమిషన్ల ప్రతినిధులు ఒకే వేదికపై సమావేశమై స్థానిక సంస్థల సమస్యలు, ఆర్థిక వనరులు, అభివృద్ధి, పరిపాలనలో మెరుగుదల వంటి అంశాలపై చర్చించడం సదస్సు ప్రధాన ఉద్దేశంగా నిలిచింది. సదస్సుకు 14వ ఫైనాన్స్ కమిషన్ మాజీ సభ్యులు డాక్టర్ ఎం. గోవిందరావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. గగన్‌దీప్ సింగ్ ఐఎస్, ఎం.ఏ. సిద్దిఖీ ఐఎస్, ధర్మేంద్ర ప్రతాప్ యాదవ్ ఐఎస్, కె. అల్లావుద్దీన్ ఐఎస్ తదితరులు పాల్గొన్నారు.

## మిత్రా టీమ్ ఆధ్వర్యంలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు

**జనసముద్రరం న్యూస్ కూకట్పల్లి ప్రతినిధి సెప్టెంబర్ 19**



కూకట్‌పల్లి: ఉపాధ్యాయుల సేవలను, అంకితభావాన్ని గౌరవిస్తూ మిత్రా టీమ్, కూకట్‌పల్లి ఆధ్వర్యంలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సుమారు 50 పాఠశాలలకు చెందిన 200 మంది ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఈ కార్యక్రమానికి అవొప రాష్ట్ర అధ్యక్షులు మల్లిపెద్ది శంకర్ ముఖ్య అతిథిగా హాజరై ఉపాధ్యాయులను ఉద్దేశించి ప్రసంగించారు. విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమని, సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల సేవలు అమూల్యమైనవని ఆయన పేర్కొన్నారు. ఉపాధ్యాయులు విద్యతో పాటు విద్యార్థుల్లో మంచి విలువలు, క్రమశిక్షణ, బాధ్యత, మానవతా విలువలను పెంపొందించాలని సూచించారూ. జేఎన్టీయూ ప్రొఫెసర్ కుమారస్వామి గుప్తా , బిజెపి రంగారెడ్డి జిల్లా వైస్ ప్రెసిడెంట్ శ్రీమతి శ్రావంతి కార్యక్రమానికి విశిష్ట అతిథులుగా హాజరై ఉపాధ్యాయులకు శుభాకాంక్షలు తెలిపారు. వారు ఉపాధ్యాయుల సేవలను కొనియాడుతూ ప్రోత్సాహకరమైన సందేశాన్ని అందించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించి, వారి సేవలను గుర్తించి గురు శ్రేష్ఠ అవార్డులు తదితర సత్కారాలతో అభినందించారు. కార్యక్రమం ఆత్మీయ వాతావరణంలో, ఉత్సాహభరితంగా కొనసాగింది. ఈ కార్యక్రమం ఉపాధ్యాయులలో ఎంతో ఉత్సాహాన్ని నింపింది. కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో మిత్రా టీమ్ పాఠశాలల చైర్మన్లు రవీందర్ రావు, అశోక్ , నరేందర్, మల్లేష్ , శ్రీశైలం , ఇంద్రసేనారెడ్డి వెంకట్ స్వామి , నాగరాజు, రమణ , విష్ణువర్ధన్ కీలక పాత్ర పోషించారు.

వారి సమన్వయం, సహకారంతో కార్యక్రమం ఘన విజయాన్ని సాధించింది. ఉపాధ్యాయులను ఒకే వేదికపైకి తీసుకువచ్చి వారి సేవలను గౌరవించిన మిత్రా టీమ్‌ను పలువురు అభినందించారు.

## గిరిజన సంక్షేమ శాఖ విద్యాలయాలలో చదువుతున్న విద్యార్థులకు వారం రోజులలో యూనిఫాం అందేలా చూడాలి

**•ఐటీడీఏ పీవో బి రాహుల్**

**జన సముద్రం న్యూస్ సెప్టెంబర్ 18 బ్యూరో చీఫ్ ఉమ్మడి ఖమ్మం జిల్లా.**





గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాల,వసతి గృహాలలో చదువుతున్న గిరిజన విద్యార్థిని విద్యార్థుల యూనిఫామ్స్ పంపిణీ విషయంలో నిర్లక్ష్య వైఖరి కనబరిస్తే సంబంధిత ఏటిడిఓ, హెచ్ఎం, వార్డెన్లపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి.రాహుల్ హెచ్చరించారు.

శుక్రవారం నాడు ఐటీడీఏ కాన్ఫరెన్స్ హాల్ నుండి ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారులు, ఏటీడీవోలు, హెచ్ఎం, వార్డెన్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆశ్రమ పాఠశాలలు వసతి గృహాల విద్యార్థులకు యూనిఫామ్ తో పాటు కల్పించవలసిన మౌలిక వసతులపై సమీక్షించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 25వ తేదీలోగా ప్రతి ఇన్స్టిట్యూషన్లో విద్యార్థినీ విద్యార్థులకు తప్పనిసరిగా యూనిఫామ్ అందేలా సంబంధిత హెచ్ఎం బాధ్యత తీసుకోవాలని, విద్యార్థుల యూనిఫామ్ పంపిణీ బాధ్యత తీసుకున్న ఏపీఎంలు, ఎస్ హెచ్ జి గ్రూపు మహిళలను అధిక సంఖ్యలో నియమించి త్వరగా యూనిఫామ్ కుట్టి త్వరితగతిన పంపిణీ జరిగేలా చూడాలని అన్నారు. సంబంధిత ఏ టి డి వో లు హెచ్ఎంలు వారి పరిధిలో ఉన్న జిపిఎస్, ఏ హెచ్ ఎస్ పాఠశాలలను తప్పనిసరిగా పర్యవేక్షించి ఉద్దీపకం, విద్యార్థులకు యూనిఫామ్ తయారీ పంపిణీ మరియు వారధికి సంబంధించిన సబ్జెక్టులు విద్యార్థులకు బోధిస్తున్నది లేనిది చూడాలని అన్నారు. కొన్ని పాఠశాలల్లో టీచర్లు తక్కువ ఉన్నచోట విద్యార్థులకు చదువుకు ఇబ్బంది కలగకుండా సర్దుబాటు చేయడం జరిగిందని, హెచ్ఎంలు రిలీవ్ చేసిన టీచర్లు వెంటనే జాయిన్ కావాలని, రిలీవ్ అయి జాయిన్ కానీ టీచర్లకు సెలవు కింద పరిగణించి వారి వేతనము నిలుపుదల చేయాలని ఏటీడీవోలకు ఆదేశించారు. హెచ్ఎంలు గనుక రిలీవ్ చేయకపోతే హెచ్ఎం లపై శాఖా పరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. ఏటీడీవోలు, హెచ్ఎంలు మీ పరిధిలో ఉన్న పాఠశాలలను పర్యవేక్షించినప్పుడు తప్పనిసరిగా ఫోటోలు గ్రూపులో పెట్టాలని,లేనియెడల మీరు విధులు సక్రమంగా చేయడం లేదని అనుకోవలసి వస్తుందని అన్నారు.సంబంధిత ఏ టి డి వో లు, హెచ్ఎంలు బాధ్యతగా పనులు చేయాలని, విధులు నిర్వహించని వారిపై సీరియస్ యాక్షన్ తీసుకునే వరకు

కాలయాపన చేయవద్దని హెచ్చరించారు.

ఈ నెలలో సీఎంతో సమీక్ష ఉన్నందున ట్రైబల్ వెల్ఫేర్ ఇన్స్టిట్యూషన్లలో తప్పనిసరిగా విద్యార్థులందరికీ యూనిఫామ్ అందేలా చూడాలని అన్నారు.

ఏపీఎంలు సమయాన్నికూలంగా యూనిఫామ్ లు పంపిణీ చేయాలని, యూనిఫామ్ విషయంలో నిర్లక్ష్య వైఖరి కనబరిస్తే సంబంధిత హెచ్ఎంలు వెంటనే డిడి దృష్టికి తీసుకొని రావాలని అన్నారు. వర్షాకాలం నడుస్తున్నందున ప్రతి ఇన్స్టిట్యూషన్లో మెనూ సక్రమంగా పాటించాలని, పిల్లలు ఎవరు రాత్రిపూట బయటికి రాకుండా చూడాలని, పిల్లలు ఎవరైనా అస్వస్థతకు గురి అయితే వెంటనే దగ్గర్లో ఉన్న పీహెచ్సీలకు తీసుకెళ్లి వైద్య పరీక్షలు చేయించాలని, పిల్లల ఆరోగ్య విషయంలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు.

ప్రీ మెట్రిక్స్ స్కాలర్షిప్ నిధులు వచ్చి ఉన్నాయని, సంబంధిత హెచ్ఎం, వార్డెన్ లు ఆశ్రమ పాఠశాలల్లో మీ సేవ కేంద్రం ద్వారా క్యాంపులు పెట్టించి, ప్రతి పిల్లవాడికి కులము, నివాసము మరియు ఇన్కమ్ సర్టిఫికెట్లు సంబంధిత ఎమ్మార్వో లను సమన్వయం చేసుకొని జారీ అయ్యేలా చూడాలని, క్యాంపులు పెట్టే సమయానికి పిల్లల యొక్క డాక్యుమెంటేషన్ వారి తల్లిదండ్రులకు తెలియజేసి తెప్పించుకోవాలని అన్నారు.

సంబంధిత ఏటిడీవోలు ముఖ్యంగా యూనిఫాం ఉద్దీపకం, వారధి వర్క్ బుక్ లపై ప్రత్యేక శ్రద్ధ చూపించి విద్యార్థుల చదువుకు ఆటంకం కలగకుండా చూడాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని చందన,సంబంధిత ఏటీడీవోలు, హెచ్ఎం, వార్డెన్లు తదితరులు పాల్గొన్నారు.

## మార్కెట్లోకి నూతన బజాజ్ పల్సర్ 125, 150, మోడల్స్ విడుదల,

**జనసముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 18,2026:**



చెన్నూరు శ్రీలక్ష్మి మోటార్స్ బజాజ్ షోరూం ఆధ్వర్యంలో భీమారం మండల కేంద్రంలో శుక్రవారం రోజున బజాజ్ పల్సర్ వాహనాలను ఆవిష్కరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. శ్రీలక్ష్మి మోటార్స్ షోరూమ్ యజమాని భూపతి శ్రీనివాస్, భీమారం మండల కాంగ్రెస్ నాయకులు కలిసి నూతన పల్సర్ 125ఎఎ ,150 ఎఎ బైక్ ను ఆవిష్కరించారు. బజాజ్ లో కొత్తగా వస్తున్న పల్సర్ 125 సిసి,150 సి సి, బైక్స్ అందుబాటులోకి తీసుకువచ్చినట్లు షోరూం యజమాని భూపతి శ్రీనివాస్ తెలిపారు.ఈ కొత్త బజాజ్ పల్సర్ లో ఆల్ న్యూ లుక్ తో వస్తుందని, ఇందులో డిజిటల్ స్క్రీన్, మోనో సస్పెన్షన్ వంటి ఎన్నో లేటెస్ట్ అప్డేట్స్ ఉన్నాయని వివరించారు.ముఖ్యంగా, యువతను ఎంతో అట్రాక్ట్ చేసే విధంగా కొత్త లుక్స్, మరెన్నో అప్డేట్స్ తో ఈ కొత్త బజాజ్ పల్సర్ బైకును పూర్తిగా అప్డేట్ చేసి మార్కెట్లోకి తీసుకురావడంపై హర్షం వ్యక్తం చేస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పోడేటి రవి, ఉష్క మల్ల పున్నం చంద్, గుండు తిరుపతి, దర్శనాల రమేష్, జరుపుల రాజ్ కుమార్ నాయక్,ఉష్క మల్ల శ్రీనివాస్, మద్దికల్ సర్పంచ్ పోతం సమ్మయ్య, కొత్త సత్తిరెడ్డి, మోహన్ రెడ్డి, పెద్దల బాపు, భోగి శ్రీనివాస్, ఏసు కుమార్, రాజు, జోడు సంపత్, మార్నేని లచ్చన్న, పాల్గొన్నారు

## టిఆర్ జిఎస్ నియోజవర్గ అధ్యక్షుడిగా ధీరావత్ అశోక్ నాయక్ ఎన్నిక...

**మిర్యాలగూడ పట్టణం.సెప్టెంబర్ 18.(జనసముద్రం న్యూస్):**



దామరచర్ల మండల పరిదిలోని రాళ్లవాగుతండాకు చెందిన ధీరావత్ అశోక్ నాయక్ మిర్యాలగూడ నియోజవర్గ టిఆర్ జిఎస్ అధ్యక్షుడిగా తెలంగాణ రాష్ట్ర గిరిజన సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు ధీరావత్ రవి నాయక్ చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందుకున్నారు,అనంతరం తెలంగాణ రాష్ట్ర గిరిజన సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు ధీరావత్ రవి నాయక్ మాట్లాడుతూ మిర్యాలగూడ నియోజకవర్గ వ్యాప్తంగా గిరిజన జనాభా అధికంగా ఉన్నందున గిరిజనులకు ఎదురవుతున్న సమస్యల గురించి పోరాడాలని గిరిజన జాతి అభ్యున్నతికి కృషి చేయాలని అన్నారు,నియోజకవర్గ నూతన అధ్యక్షులు ధీరావత్ అశోక్ నాయక్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంలో లంబాడీలకు మంత్రి పదవి ఇవ్వాలని అదేవిదంగా మిర్యాలగూడ ప్రాంతంలో గిరిజనులు ఎదుర్కొంటున్న సమస్యల కోసం రాజీలేని పోరాటాలు చేస్తానని యాదాద్రి థర్మల్ విద్యుత్ కేంద్రంలో భూములు కోల్పోయిన గిరిజన రైతులకు నష్టపరిహారం అందివ్వాలని అ ప్రాంత గిరిజన నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఇట్టి కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర గిరిజన సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షులు ధీరావత్ శ్రీను నాయక్,టిఆర్ జిఎస్ డివిజన్ నాయకులు రాజు నాయక్,సక్రు నాయక్,శంకర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## కేసీఆర్ భూములపై సమగ్ర విచారణ జరిపించాలి

**•టీఎన్టీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శీతల రోశపతి డిమాండ్**

**జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 19 సూర్యాపేట జిల్లా హుజూర్నగర్ నియోజకవర్గ రిపోర్టర్ అలవాల రవి**



హుజూర్నగర్‌లో నిర్వహించిన కార్మికుల సమావేశంలో టీఎన్టీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శీతల రోశపతి మాట్లాడుతూ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీలో ప్రస్తావించిన కేసీఆర్‌కు సంబంధించిన 400 ఎకరాలకు పైగా భూములతో పాటు ఆయనపై వచ్చిన ఆరోపణలపై సమగ్ర విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. విచారణ ద్వారా తెలంగాణ ప్రజల్లో ఉన్న అనుమానాలను నివృత్తి చేయాలని కోరారు.

తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో బీజేపీ, ఆర్ఎస్ఎస్‌లు పాల్గొనలేదని, అయితే నేడు విమోచన దినోత్సవం పేరుతో హిందూ--ముస్లిం వైరుధ్యాలను రెచ్చగొట్టి ఓటు బ్యాంకు రాజకీయాలకు పాల్పడుతున్నారని ఆయన విమర్శించారు.

అలాగే 22–ూ భూముల సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని డిమాండ్ చేశారు. గతంలో ధరణి పేరుతో జరిగినట్లుగా పేద ప్రజలు మోసపోకుండా చూడాలని అన్నారు. నిషేధిత భూములు, సీలింగ్ భూములు, మిగులు భూములకు సంబంధించిన సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం తక్షణమే చొరవ చూపాలని కోరారు.

ఈ సమస్యల పరిష్కారం కోసం టీడీపీ ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయం వద్ద నిర్వహించిన కార్యక్రమం విజయవంతమైందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజల భూ సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో టీఎన్టీయూసీ నాయకులు నాగరాజు, రాము, నాగమణి, వెంకన్న, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

ఇట్లు,

టీఎన్టీయూసీ హుజూర్నగర్

## నేదునూర్ చౌరస్తాలో ఘనంగా అన్నదానం

**కందుకూరు న్యూస్ (సెప్టెంబర్ 18)జనసముద్రం**



గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా నేదునూర్ చౌరస్తాలో మణికంఠ యువజన ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.

శ్రీ వినాయక స్వామివారి ఆశీస్సులతో నిర్వహించిన ఈ అన్నదాన కార్యక్రమానికి గ్రామస్థులు, భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై అన్నప్రసాదాన్ని స్వీకరించారు. భక్తి శ్రద్ధలతో గణేష్ నవరాత్రి ఉత్సవాలు కొనసాగుతున్న నేపథ్యంలో యువత ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించడం అభినందనీయమని పలువురు పేర్కొన్నారు.

నేదునూర్ చౌరస్తాలో జరిగిన ఈ కార్యక్రమంలో భక్తులకు అన్నప్రసాదం పంపిణీ చేశారు. ఉత్సవాల్లో భాగంగా భక్తులు, గ్రామస్థులు సంతోషంగా పాల్గొన్నారు.

## అక్షితా హైట్స్‌లో ఘనంగా గణనాథుడి పూజలు.

**మల్కాజిగిరి18 సెప్టెంబర్ (జనసముద్రం న్యూస్)**



మల్కాజిగిరి పరిధిలోని అక్షితా హైట్స్‌లో వినాయక చవితి వేడుకలను ఘనంగా నిర్వహించారు. సాయికిరణ్ ఆధ్వర్యంలో ఆరు రోజుల పాటు గణనాథుడికి ప్రత్యేక పూజలు, భక్తి కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.

ఈ వేడుకల్లో అక్షితా హైట్స్‌కు చెందిన సుమారు 100 కుటుంబాలు ఉత్సాహంగా పాల్గొని గణనాథుడికి సామూహికంగా పూజలు నిర్వహించారు. చిన్నారులు, మహిళలు, యువత, పెద్దలు పెద్ద సంఖ్యలో పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.

ఆరు రోజుల పాటు నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమాలతో అక్షితా హైట్స్‌లో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. యువత ప్రత్యేక ఉత్సాహంతో కార్యక్రమాల్లో పాల్గొని వేడుకలకు మరింత శోభ తీసుకువచ్చారు.

ఈ కార్యక్రమంలో మధుసూదన్ రావు, సుధా పరిమళ, సాయికిరణ్ యాదవ్, స్వప్న యాదవ్, రవి యాదవ్, వెంకటేశ్వరి యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# ఖరీఫ్ సీజన్‌లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోలుకు చర్యలు,

**•మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,**

**జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 18, 2026:**

ఖరీఫ్ సీజన్ లో జిల్లాలోని రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా దాన్యం కొనుగోలుకు చర్యలు చేపట్టాలని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు తో కలిసి జిల్లా పౌర సరఫరాలు, వ్యవసాయ, గ్రామీణాభివృద్ధి, సహకార, కార్మిక శాఖల అధికారులు, లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్, వ్యవసాయ మార్కెట్ కమిటీ ప్రతినిధులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్‌లో రైతులు పండించిన ధాన్యాన్ని ప్రభుత్వ నిబంధనల ప్రకారం సకాలంలో కొనుగోలు చేసేలా అన్ని శాఖలు సమన్వయంతో పని చేయాలని తెలిపారు. కొనుగోలు కేంద్రాలకు ధాన్యం తీసుకొచ్చిన రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా అవసరమైన మౌలిక వసతులు, గన్నీ సంచులు, తూకం యంత్రాలు, టార్పాలిన్లు, హమాలీలు, రవాణా తదితర ఏర్పాట్లు ముందుగానే పూర్తి చేయాలని సూచించారు. ధాన్యం కొనుగోళ్లలో నాణ్యతా ప్రమాణాలు, తేమ శాతం,



నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని, రైతులకు ముందుగానే నాణ్యత ప్రమాణాలపై అవగాహన కల్పించాలని తెలిపారు. కొనుగోలు చేసిన ధాన్యానికి సంబంధించిన వివరాలను ఆన్‌లైన్‌లో సక్రమంగా నమోదు చేసి, రైతులకు చెల్లింపులు నిర్ణీత సమయంలో జరిగేలా పర్యవేక్షించాలని తెలిపారు. పౌర సరఫరాల శాఖ ఆధ్వర్యంలో జిల్లాలో ఏర్పాటు చేసే ధాన్యం కొనుగోలు కేంద్రాల పర్యవేక్షణ, కొనుగోలు ప్రక్రియను నిబంధనల ప్రకారం నిర్వహించడం, ధాన్యం సేకరణ, నిల్వలు, మిల్లులకు తరలింపు తదితర అంశాలను సమన్వయం చేయాలని, వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతులకు ధాన్యం నాణ్యత, తేమ శాతం, ప్రమాణాలు, నిబంధనలు, కొనుగోలు విధానంపై అవగాహన కల్పించాలని, రైతులు పండించిన ధాన్యాన్ని నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. గ్రామీణ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో గ్రామీణ ప్రాంతాలలో కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు అవసరమైన ఏర్పాట్లను సంబంధిత సంస్థలతో సమన్వయం చేసి, కేంద్రాలలో రైతులకు అవసరమైన సౌకర్యాలు అందేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. రైతులకు ధాన్యం విక్రయానికి సంబంధించిన చెల్లింపులు సకాలంలో జరిగేలా బ్యాంకింగ్ వ్యవస్థను సమన్వయం చేయాలని, రైతుల బ్యాంకు ఖాతాలకు నగదు బదిలీలో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా బ్యాంకు అధికారులు తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు. సహకార శాఖ ఆధ్వర్యంలో సహకార సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించే కొనుగోలు కేంద్రాలను సక్రమంగా నిర్వహిస్తూ, రైతులకు అవసరమైన సౌకర్యాలు కల్పించాలని, వ్యవసాయ మార్కెట్ కమిటీ పరిధిలోని కొనుగోలు కేంద్రాలలో తూకం, ధాన్యం రాక, నిల్వ, రవాణా తదితర ప్రక్రియలను సంబంధిత శాఖలతో సమన్వయంతో సమర్థవంతంగా నిర్వహించాలని తెలిపారు. కార్మిక శాఖ ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రాలలో ధాన్యం లోడింగ్, అన్‌లోడింగ్, బస్తాల తరలింపు తదితర పనులకు అవసరమైన హమాలీలు, కార్మికుల లభ్యతను నిర్ధారించి, కార్మికుల సమస్యలు తలెత్తకుండా చర్యలు చేపట్టాలని తెలిపారు. ఈ ఖరీఫ్ సీజన్‌లో ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియ సజావుగా సాగేందుకు సంబంధిత శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పని చేయాలని, రైతులు తమ ధాన్యాన్ని ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలలోనే విక్రయించి, ప్రభుత్వం నిర్దేశించిన మద్దతు ధర పొందేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నాంపల్లి మండల పోలీస్ ఉద్యోగ అభ్యర్థులకు సువర్ణావకాశం

**•ఎస్సై కానిస్టేబుల్ పరీక్షలకు ఉచిత శిక్షణ ఆదివారం ఎంపిక పరీక్ష**

**జన సముద్రం న్యూస్ । నల్లగొండ । నాంపల్లి ।సెప్టెంబర్ 18**

రాష్ట్రంలో త్వరలో నిర్వహించనున్న ఎస్సై పోలీస్ కానిస్టేబుల్ ఉద్యోగ పరీక్షలకు సిద్ధమవుతున్న నాంపల్లి మండల నిరుద్యోగ యువతీ యువకులకు పోలీస్ శాఖ సువర్ణావకాశాన్ని కల్పిస్తోంది. నల్గొండ జిల్లా పోలీస్ అధికారి శరత్ చంద్ర పవార్ పర్యవేక్షణలో నిపుణులైన బోధకులచే ఉచిత ప్రత్యేక శిక్షణ తరగతులు నిర్వహించనున్నట్లు నాంపల్లి ఎస్సై లింగారెడ్డి తెలిపారు. పోలీస్ ఉద్యోగాలపై ఆసక్తి ఉన్న అభ్యర్థులను ప్రభుత్వ ఉద్యోగులుగా తీర్చిదిద్దే లక్ష్యంతో ఈ శిక్షణ కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు పేర్కొన్నారు. ఎంపికైన అభ్యర్థులకు ఉచిత వసతి సౌకర్యంతో పాటు తరగతి గది శిక్షణ శారీరక దారుఢ్య శిక్షణ కూడా అందించనున్నట్లు తెలిపారు. ఈ శిక్షణకు అభ్యర్థుల ఎంపిక కోసం ఎంపిక పరీక్షను ఈ ఆదివారం నల్గొండ దేవరకొండ మిర్యాలగూడ పట్టణాల్లో నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఆసక్తి అర్హత కలిగిన నాంపల్లి మండల అభ్యర్థులు నాంపల్లి పోలీస్ స్టేషన్‌కు వచ్చి తమ పేర్లను నమోదు చేసుకోవాలని ఎస్సై సూచించారు. పోలీస్ ఉద్యోగాల కోసం సిద్ధమవుతున్న యువతీ యువకులు ఈ సువర్ణావకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎస్సై లింగారెడ్డి కోరారు.

# వినాయక చవితి పండుగను భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలి వెంకటేష్ గౌడ్

**జనసముద్రం న్యూస్ కూకట్పల్లి ప్రతినిధి సెప్టెంబర్ 19**

కూకట్ పల్లి పరిధిలో వినాయక చవితి శుభసందర్భంగా ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని పీజేఆర్ నగర్ ఫేస్ 1, పీజేఆర్ నగర్ ఫేస్ 2, ఎన్టీఆర్ నగర్, తులసి నగర్ 3, ఇందిరహిల్స్, తులసి నగర్ 1, ఈస్ట్ సాయి నగర్, మహంకాళి నగర్ కాలనీలలో కాలనీ వాసుల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వినాయక మండపాలను ఉమ్మడి అల్విన్ కాలనీ డివిజన్ మాజీ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ సందర్శించి, ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. అనంతరం వినాయక కమిటీ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నసమారాధన కార్యక్రమాన్ని వెంకటేష్ గౌడ్ చేతులమీదుగా ప్రారంభించి, భక్తులకు అన్న ప్రసాదాలు అందించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆల్విన్ కాలనీ మరియు శంషిగూడ డివిజన్ ప్రజలందరూ



వినాయక చవితి పండుగను కలిసి కట్టుగా భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని అన్నారు. ప్రజలందరికీ వినాయక చవితి శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు, వినాయక కమిటీ సభ్యులు, కాలనీ వాసులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# తొలి 1000 రోజులే చిన్నారి భవిష్యత్తుకు బలమైన పునాది

**•చింతపల్లి మండలంలో ఘనంగా పోషణ మాసం కార్యక్రమాలు**

**చింతపల్లి, సెప్టెంబర్ 18 (జనసముద్రం న్యూస్ ప్రతినిధి):**

మండలంలోని పోలేపల్లి రాంనగర్, చింతపల్లి అంగన్వాడీ కేంద్రాల్లో సీడీపీఓ సక్కుబాయి ఆధ్వర్యంలో పోషణ మాసం కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. గర్భిణులు, బాలింతలు, తల్లులు, చిన్నారులకు పోషకాహారం ప్రాముఖ్యతపై విస్తృత అవగాహన కల్పించారు.

ఈ కార్యక్రమంలో గర్భధారణ ప్రారంభం నుంచి చిన్నారి రెండేళ్లు పూర్తయ్యే వరకు ఉండే తొలి 1000 రోజుల ప్రాముఖ్యత గురించి సీడీపీఓ సక్కుబాయి వివరించారు. ఈ కాలంలో తల్లి సరైన పోషకాహారం తీసుకోవడం వల్ల శిశువు శారీరక, మానసిక



ఎదుగుదల మెరుగుపడుతుందని తెలిపారు. సమతుల ఆహారం, ఆకుకూరలు, పాలు, గుడ్లు, పప్పుధాన్యాలు, పండ్లు వంటి పోషకాహారాన్ని ప్రతిరోజూ తీసుకోవాలని సూచించారు. అదేవిధంగా పోషకాహార లోపం వల్ల రక్తహీనత, తక్కువ బరువుతో శిశువు జననం, ఎదుగుదలలో లోపాలు వంటి సమస్యలు తలెత్తే అవకాశం ఉందని వివరించి, ప్రతి గర్భిణి ప్రభుత్వ ఆరోగ్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పోలేపల్లి రాంనగర్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ సుగుణ, సర్పంచ్ యాదమ్మ, అంగన్వాడీ టీచర్లు



శారద, పద్మ, ఆయా పార్వతమ్మ పాల్గొన్నారు. చింతపల్లి అంగన్వాడీ కేంద్రంలో సూపర్వైజర్ అంజమ్మ, అంగన్వాడీ టీచర్లు పద్మ, అంజలి, సల్మా, వసీమా, లలిత, పుల్లమ్మతో పాటు తల్లులు, చిన్నారులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# హియరింగ్ ప్రక్రియ వేగవంతం చేయాలి,





**•మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు,**

**జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 18, 2026:**

ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణలు మ్యాపింగ్ కాని, అనమలిస్ జాబితాలో గల ఓటర్లకు అందించిన నోటీసుల ప్రకారం హియరింగ్ ప్రక్రియ వేగవంతం చేసి నిర్ణీత గడువులోగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు అన్నారు. శుక్రవారం జిల్లాలోని చెన్నూరు మండల తహసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించి వివిధ రెవెన్యూ సంబంధిత అంశాలపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియలో భాగంగా ఇప్పటికే నిర్వహించిన విచారణలకు సంబంధించిన కేసుల డిజిటలైజేషన్ ప్రక్రియను వేగవంతం చేయాలని, రానున్న 2 రోజులలో పురోగతి స్పష్టంగా కనిపించేలా చర్యలు చేపట్టాలని తెలిపారు. సాదాబైనామా, భూ భారతి దరఖాస్తుల పురోగతిని సమీక్షించి, పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను ప్రాధాన్యత క్రమంలో పరిశీలించి త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు. చెన్నూర్ మండలం కిష్టంపేట గ్రామంలో చేపడుతున్న రీ-సర్వే ప్రక్రియను సమీక్షించి, సర్వే పనులను వేగవంతం చేసి, కో-రిలేషన్ స్టేట్‌మెంట్ తయారీ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. చెన్నూర్ గ్రామంలో రీ-సర్వేలో భాగంగా ప్రారంభమైన గ్రామ సరిహద్దుల నిర్ధారణ ప్రక్రియను క్షేత్రస్థాయిలో పరిశీలించి, సర్వే ప్రక్రియను నిర్ణీత ప్రణాళిక ప్రకారం సమర్థవంతంగా పూర్తి చేయాలని తెలిపారు. అనంతరం భీమారం మండల తహసీల్దార్ కార్యాలయాన్ని సందర్శించి ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ, సాదాబైనామా, భూ భారతి, రీ-సర్వే తదితర అంశాలపై సమీక్ష నిర్వహించారు. ఎస్.ఐ.ఆర్. కు సంబంధించి విచారణలు పూర్తయిన కేసుల డిజిటలైజేషన్‌ను వేగవంతం చేయాలని తెలిపారు. సాదాబైనామా, భూ భారతి దరఖాస్తులను ప్రాధాన్యతతో పరిశీలించి త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు. మండలంలోని మద్దికల్ గ్రామంలో కొనసాగుతున్న రీ-సర్వే ప్రక్రియను సమీక్షించి, సర్వే పనులను వేగవంతం చేయడంతో పాటు కో-రిలేషన్ స్టేట్‌మెంట్ తయారీని త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ ప్రజల జీవన ప్రమాణాల మెరుగుదల కొరకు ప్రణాళికల రూపకల్పన,

**• మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,**

**జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 18, 2026:**

గ్రామీణ ప్రాంతాలలో నివసిస్తున్న ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపరిచే దిశగా ప్రణాళికలు రూపొందించి సమర్థవంతంగా అమలు చేయాలని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి సమన్వయ కమిటీ సమావేశంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కిషన్, జిల్లా వ్యవసాయ అధికారి సురేఖ, జిల్లా పశుసంవర్ధక, ఉద్యానవన, మత్స్య, పరిశ్రమలు, మహిళా శిశు సంక్షేమం, వైద్య ఆరోగ్య, గ్రామీణ నీటి సరఫరా, గిరిజన సంక్షేమ శాఖల అధికారులతో గ్రామ సమృద్ధి, స్థితిస్థాపక ప్రణాళిక అంశంపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో ప్రజల జీవనోపాధి, ఆదాయ వనరులు, మౌలిక వసతులు, సామాజిక అభివృద్ధిని మెరుగుపరిచే లక్ష్యంతో గ్రామ సమృద్ధి ప్రణాళిక రూపొందించాలని తెలిపారు. ఇందులో భాగంగా గ్రామాల అవసరాలను జిల్లా స్థాయిలో సమగ్రంగా పరిశీలించి, వివిధ ప్రభుత్వ



శాఖల పథకాలు, కార్యక్రమాలతో అనుసంధానం చేసి గ్రామాల అభివృద్ధికి అవసరమైన చర్యలను చేపట్టాలని తెలిపారు. జిల్లాస్థాయి కమిటీ సభ్యులు గ్రామాల అవసరాలు, సమస్యలను జిల్లా స్థాయిలో సమీక్షించాలని, గ్రామ పంచాయతీలు, స్వయం సహాయక సంఘాలు రూపొందించిన ప్రణాళికలను పరిశీలించాలని, ప్రతిపాదనలను సంబంధిత ప్రభుత్వ శాఖలకు పంపించి సమన్వయం చేయాలని తెలిపారు. వ్యవసాయ, పశుసంవర్ధక, ఉద్యానవన, మత్స్య, విద్య, వైద్యం, త్రాగునీరు, పారిశుద్ధ్యం తదితర రంగాలకు సంబంధించిన అవసరాలను ప్రాధాన్యత క్రమంలో గుర్తించాలని తెలిపారు. జీవనోపాధి, సామాజిక అభివృద్ధి, ప్రభుత్వ పథకాలతో ప్రణాళికను అనుసంధానం చేయాలని, వివిధ శాఖల నుంచి వచ్చే పథకాలు, నిధులను గ్రామ సమృద్ధి ప్రణాళిక అవసరాలకు అనుగుణంగా వినియోగించేలా చర్యలు చేపట్టాలని సూచించారు. సమృద్ధి ప్రణాళిక అమలు, పురోగతిని జిల్లా స్థాయిలో పర్యవేక్షించాలని, సంబంధిత అధికారులతో సమీక్షా సమావేశాలు నిర్వహించి తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు. గ్రామ స్థాయి నుంచి వచ్చిన ప్రతిపాదనలను జిల్లా, మండల స్థాయిలో సమన్వయం చేయాలని సూచించారు. గ్రామ సమృద్ధి ప్రణాళిక, గ్రామపంచాయతీ అభివృద్ధి ప్రణాళికల సమ్మిళితంపై ప్రత్యేక దృష్టి సారించాలని, గ్రామీణ ప్రాంతాలలో చేపట్టే అభివృద్ధి కార్యక్రమాలు సమగ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. జిల్లా స్థాయిలో వ్యవసాయం, పశు సంవర్ధక, మత్స్య, ఉద్యానవనం, వైద్యం, విద్య, నీటి పారుదల, మున్సిపల్, ఎం ఎస్ ఎం ఈ తదితర శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని, జిల్లా స్థాయి సీనియర్ అధికారులకు అవసరమైన శిక్షణ, మార్గదర్శకత్వం అందించాలని తెలిపారు. మండల స్థాయిలో ప్రణాళిక అమలు పురోగతిని సమీక్షిస్తూ, గ్రామసభల ద్వారా వచ్చిన ప్రతిపాదనలు, సంబంధిత శాఖల కార్యక్రమాలు, స్వయం సహాయక సంఘాలు, గ్రామపంచాయతీలు, సంబంధిత శాఖల సమన్వయంతో గ్రామ అవసరాలను గుర్తించి కార్యాచరణ రూపొందించాలని తెలిపారు. గ్రామ ప్రజల అవసరాలను గుర్తించి, అందుబాటులో ఉన్న ప్రభుత్వ పథకాలు, వనరులతో అనుసంధానం చేయడం ద్వారా గ్రామాల సమగ్ర అభివృద్ధి, జీవనోపాధి మెరుగుదలకు సమిష్టిగా కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రొఫెషనల్ కొరియర్స్

## బ్రాంచ్ ను ప్రారంభోత్సవం చేసిన ఏఎంసీ చైర్మన్, జిల్లా ఇన్చార్జి



**జనసముద్రం రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 18**

ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని శ్రీ దుర్గా మాత టెంపుల్ ఎదురుగా షాపింగ్ కాంప్లెక్స్లో ప్రొఫెషనల్ కొరియర్స్ బ్రాంచ్ నుఏ ఏం సి చైర్మన్ షేక్ సబేరా బేగం గౌస్, కొరియర్ జిల్లా ఇన్చార్జి లక్ష్మణ్ లు రిబ్బన్ కత్తిరించి శుక్రవారం ప్రారంభోత్సవం చేశారు, ప్రొఫెషనల్ కొరియర్స్ సిరిసిల్ల జిల్లా ఇన్చార్జి లక్ష్మణ్ మాట్లాడుతూ తమ కొరియర్ సమస్త చాలాకాలంగా రాష్ట్రవ్యాప్తంగా ఎవరికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా మీరు పేర్కొన్న అడ్రస్ కు చేరవేస్తూ నమ్మకంతో పనిచేస్తున్నామని గుర్తు చేశారు, ప్రభుత్వ కార్యాలయాలకు వ్యాపారులకు ప్రైవేటు విద్యాసంస్థల కు ప్రమాణాలు పాటిస్తు నమ్మకం తో సేవలు అందిస్తామన్నారు, ఈ కార్యక్రమంలో నిర్వాహకులు ముక్క శంకర్, ఏజిపి పసుల కృష్ణ,ఎం ఆర్ పి ఎస్ జిల్లా ప్రతినిధి ఖానాపూర్ లక్ష్మణ్ మాదిగ,,సర్పంచ్ ల ఫోరం మండల అద్యక్షులు దోమ్మాటి నర్సయ్య,మండల పార్టీ అద్యక్షులు సూడిది రాజెంధర్ , పట్టణ అద్యక్షులు చెన్ని బాబు, నాయకులు సాహెబ్, బండారి బాల్ రెడ్డి వంగ గిరిధర్ రెడ్డి శ్రీకాంత్ రెడ్డి, పోరెడ్డి శ్రీనివాస్ రెడ్డి,రమేష్, రాములు తదితరులు పాల్గొన్నారు

# పత్తి సాగులో ఆధునిక వంగడాలపై రైతులకు అవగాహన: రాశి స్విఫ్ట్ పత్తి ప్రదర్శన

**ఎల్కతుర్తి సెప్టెంబర్ 18 (జనసముద్రం)**

జీలుగుల గ్రామంలోని సమ్మిరెడ్డి చేనులో రాశి సీడ్స్ ఆధ్వర్యంలో రాశి స్విఫ్ట్ పత్తి రకం ప్రదర్శన క్షేత్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వివిధ గ్రామాల నుంచి వచ్చిన రైతులకు రాశి స్విఫ్ట్ పత్తి రకం ప్రత్యేకతలు, సాగు విధానం, దిగుబడి తదితర అంశాలపై అవగాహన కల్పించారు. రాశి సీడ్స్ ఆర్‌సీఎం ప్రమోద్, టీఎస్ఎం వెంకటరమణారెడ్డి మాట్లాడుతూ రాశి స్విఫ్ట్ పత్తి రకం తక్కువ కాలంలోనే అధిక దిగుబడిని అందించే లక్షణాలను కలిగి ఉందని తెలిపారు. పచ్చదోమ, తెల్లదోమ వంటి రసం పీల్చే పురుగులను తట్టుకునే సామర్థ్యం ఈ రకానికి ఉందన్నారు. తక్కువ పెట్టుబడితో అధిక





దిగుబడి సాధించేందుకు ఈ పత్తి రకం రైతులకు ఉపయోగకరంగా ఉంటుందని పేర్కొన్నారు. పంట త్వరగా చేతికి రావడం వల్ల తదుపరి పంటను సాగు చేసుకునే అవకాశం లభిస్తుందని, తద్వారా రైతులు అదనపు ఆదాయం పొందేందుకు వీలుంటుందని తెలిపారు. రైతులు ఆధునిక పత్తి వంగడాలపై అవగాహన పెంచుకుని శాస్త్రీయ పద్ధతుల్లో సాగు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పీఓలు పి. హరీష్, గడ్డి శ్రీనివాస్, రాజశేఖర్‌రెడ్డి, చందుతో పాటు జీలుగుల, వల్లభాపూర్, కోతులనడుమ, జగన్నాథపూర్, మాణిక్యపురం, గోపాల్‌పూర్ తదితర గ్రామాలకు చెందిన సుమారు 300 మంది రైతులు పాల్గొన్నారు.

## వేయి స్తంభాల దేవాలయంలో ఘనంగా ఉత్తిష్ఠ గణపతి ఉత్సవాలు

**●మహాగణపతికిలక్ష పుష్పార్చన వైభవంగా**

**హనుమకొండ, సెప్టెంబర్ 18 (జనసముద్రం)**



చారిత్రక రుద్రేశ్వర స్వామి వేయి స్తంభాల దేవాలయంలో జరుగుతున్న ఉత్తిష్ఠ గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం ఐదో రోజు ప్రత్యేక పూజా కార్యక్రమాలు వైభవంగా నిర్వహించారు. ఆలయ అర్చకులు నిత్యాహ్నిక కార్యక్రమాలు నిర్వర్తించిన అనంతరం ఉత్తిష్ఠ గణపతికి కాకతీయుల కాలం నాటి ప్రాచీన కోనేరు తీర్థ బిందాభిషేకం, గంధోదకాభిషేకం నిర్వహించారు. అనంతరం స్వామివారిని సర్వ గణపతిగా విశేషంగా అలంకరించి శ్రీ సూక్త గణపతి, అధర్వణ మూలమంత్ర యుక్తంగా పూజలు నిర్వహించారు. ప్రముఖ శివభక్తురాలు మంజుల అందించిన పుష్పాలతో ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిలోని కాళేశ్వరరావు మార్కెట్ నుంచి ప్రత్యేకంగా తెప్పించిన మల్లె, గులాబీ, చామంతి, ఎర్రగన్నేరు, పసుపు గులాబీ తదితర పుష్పాలతో గణపతి నామస్మరణ చేస్తూ లక్ష పుష్పార్చన నిర్వహించారు. అనంతరం పద్మ వాహనంపై స్వామివారి వాహన సేవను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. సర్వ గణపతి ఆరాధన ద్వారా ఇచ్ఛాశక్తి, జ్ఞానశక్తి, క్రియాశక్తి వంటి వివిధ శక్తులు ప్రసాదిస్తాయని పురాణ వచనాలు పేర్కొంటాయని అర్చకులు తెలిపారు. స్వామివారి అనుగ్రహంతో సంతాన దోషాలు తొలగి, శక్తి, సంతానం, సౌభాగ్యం, సమృద్ధి కలగడంతో పాటు భక్తుల కోరిన కోర్కెలు నెరవేరుతాయని వివరించారు. శుక్రవారం రోజు పూజా దాతలుగా ప్రముఖ వస్త్ర వ్యాపారి మహేంద్ర కపూర్, రాజ్ కరాణి ఉభయదాతలుగా వ్యవహరించారు. నీరాజన, మంత్రపుష్పాల అనంతరం స్వామివారికి చిత్రాన్న నైవేద్యం సమర్పించారు.

**లోకకళ్యాణార్థం మహాలక్ష్మి యాగం**

లోకకళ్యాణార్థం ఆలయ ప్రాంగణంలో గణపతి, నవగ్రహ సహస్ర మోదకాలతో మహాలక్ష్మి యాగాన్ని నిర్వహించారు. భక్తులకు ధనాభివృద్ధి కలగాలని, మహాలక్ష్మి యోగం సిద్ధించాలని ఆకాంక్షిస్తూ యజ్ఞాది కార్యక్రమాలను శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వందలాది మంది భక్తులకు అన్నప్రసాద వితరణ చేపట్టారు. శుక్రవారం సాయంత్రం దేవులపల్లి శ్రీవిద్య శిష్య బృందం ఆధ్వర్యంలో కూచిపూడి నృత్య ప్రదర్శన భక్తులను ఆకట్టుకుంది. పూజా కార్యక్రమాల అనంతరం భక్తులకు ప్రసాద వితరణ చేశారు. శుక్రవారం కావడంతో ఆలయానికి వేలాదిగా భక్తులు తరలివచ్చి ఉత్తిష్ఠ గణపతిని దర్శించుకున్నారు. గణపతి నామస్మరణతో ఆలయ పరిసరాలు మార్మోగాయి. భక్తుల రద్దీకి అనుగుణంగా ఆలయంలో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఆలయ ఈవో డి. అనిల్ కుమార్ ఏర్పాట్లను పర్యవేక్షించారు. అన్నదాన సేవలో గంగపుత్ర సంఘం జిల్లా నాయకులు గరిగ అశోక్, అంబటి రాజు పాల్గొని భక్తులకు సేవలందించారు.

## కీసర పోలీసులపై బాధితుడు శ్రీరామ్ యాదవ్ తీవ్ర ఆరోపణలు

**●సీఐ ఏసీబీకి చిక్కిన నేపథ్యంలో పోలీస్ స్టేషన్ ఎదుట బాణాసంచా కాల్చి నిరసన వ్యక్తం చేసిన బాధితుడు**

**మల్కాజిగిరి, సెప్టెంబర్ 19 (జనసముద్రం న్యూస్):**



కీసర పోలీస్ స్టేషన్‌లో సీఐ అంజనేయులు, ఎస్సై జ్ఞానేందర్ రెడ్డిని ఏసీబీ అధికారులు అదుపులోకి తీసుకున్న నేపథ్యంలో మల్కాజిగిరికి చెందిన జంగాల శ్రీరామ్ యాదవ్ స్పందించారు. తన అనుచరులతో కలిసి కీసర పోలీస్ స్టేషన్ ఎదుట బాణాసంచా కాల్చి సంతోషం వ్యక్తం చేశారు.

ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడిన శ్రీరామ్ యాదవ్.. గతంలో తమ కుటుంబానికి చెందిన రెండు ప్లాట్ల విషయంలో కీసర పోలీసులు తమపై ఒత్తిడి తెచ్చారని ఆరోపించారు. రాంపల్లిలో తన భార్య, పిల్లల భవిష్యత్తు కోసం క్యాటరింగ్ వ్యాపారంలో సంపాదించిన డబ్బును పొదుపు చేసి, 2024లో 150 గజాల చొప్పున రెండు ప్లాట్లు కొనుగోలు చేసినట్లు తెలిపారు.

రెండు సంవత్సరాలుగా ఎలాంటి సమస్య లేకుండా ఉన్న ప్లాట్లను ఫోర్జరీ చేసి విక్రయించారంటూ తమపై కేసు నమోదు చేశారని ఆయన ఆరోపించారు. మే 1న ప్లాట్ల వద్ద ఉన్న సమయంలో సివిల్ దుస్తుల్లో వచ్చిన పోలీసులు సీఐ పిలుస్తున్నారని చెప్పి పోలీస్ స్టేషన్‌కు తీసుకెళ్లారని, అనంతరం తమ పేర్లపై ఉన్న ప్లాట్లను పోలీసులు సూచించిన వ్యక్తులకు రిజిస్ట్రేషన్ చేయాలని ఒత్తిడి తెచ్చారని పేర్కొన్నారు.

తనను రెండు రోజుల పాటు పోలీస్ స్టేషన్‌లో ఉంచి, మూడో రోజు కోర్టులో హాజరుపరిచి రిమాండ్‌కు పంపించారని శ్రీరామ్ యాదవ్ ఆవేదన వ్యక్తం చేశారు. బెయిల్‌పై బయటకు వచ్చిన అనంతరం సంతకాల కోసం పోలీస్ స్టేషన్‌కు వెళ్లిన సమయంలో కూడా తమతో దురుసుగా ప్రవర్తించారని, కుటుంబ సభ్యులను దూషిస్తూ ప్లాట్ల విషయంలో ఒత్తిడి చేశారని ఆరోపించారు.

ఈ విషయంపై ఇప్పటికే ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసినట్లు ఆయన తెలిపారు. గతంలో తమపై కేసు నమోదు చేసి, పత్రికల్లో ఫొటోలు ప్రచురించడం ద్వారా సమాజంలో తమను దోషులుగా చిత్రీకరించారని ఆవేదన వ్యక్తం చేశారు.

తాజాగా సీఐ అంజనేయులు ఓ కేసులో స్టేషన్ బెయిల్ కోసం రూ.10 లక్షలు డిమాండ్ చేసి, రూ.5 లక్షలకు ఒప్పందం కుదుర్చుకున్నారనే ఆరోపణల నేపథ్యంలో ఏసీబీ అధికారులు చర్యలు తీసుకోవడం తమకు న్యాయం జరుగుతుందనే ఆశ కలిగించిందని శ్రీరామ్ యాదవ్ అన్నారు.

"రక్షకులే సామాన్యులపై ఒత్తిడి తెస్తే భద్రత ఎక్కడ?" అని ఆయన ప్రశ్నించారు. కీసర పోలీస్ స్టేషన్‌లో జరుగుతున్నాయని తాము ఆరోపిస్తున్న అవకతవకలపై సమగ్ర విచారణ జరిపించి, తమలాంటి బాధితులకు న్యాయం చేయాలని పోలీస్ ఉన్నతాధికారులను శ్రీరామ్ యాదవ్ కోరారు.

## ఆర్టీఐ బోర్డు ఏర్పాటు చేయరా ఎంఈఓ నాగేశ్వరరావు
## నిర్లక్ష్యంపై ఆర్ టిఐ ఎస్ ఎస్ ఆగ్రహం

**జన సముద్రం న్యూస్ సెప్టెంబర్ 18.దేవరకొండ. జిల్లా. నల్గొండ**




విద్యా వ్యవస్థలో జవాబుదారీతనం తీసుకురావాల్సిన మండల విద్యా వనరుల కేంద్రంలోనే సమాచార హక్కు చట్టం అమలుకు నోచుకోవడం లేదు. నల్గొండ జిల్లా కొండమల్లేపల్లి మండల కేంద్రంలోని మండల విద్యా వనరుల కేంద్రం (ఎం ఆర్ సి - సమగ్ర శిక్ష) కార్యాలయంలో ఆర్టీఐ సమాచార బోర్డు ఏర్పాటు చేయకపోవడంపై రైట్ టు ఇన్ఫర్మేషన్ సర్వీస్ సొసైటీ (ఆర్ టిఐ ఎస్ ఎస్ ) వ్యవస్థాపకులు, జాతీయ అధ్యక్షులు కె. బాబురాం నాయక్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. చట్ట ప్రకారం ఏర్పాటు చేయాల్సిన పౌర సమాచార బోర్డును విస్మరిస్తూ స్థానిక ఎంఈఓ నాగేశ్వరరావు బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తున్నారని ఆయన విమర్శించారు.

ఈ సందర్భంగా బాబురాం నాయక్ మాట్లాడుతూ ఆర్టీఐ సెక్షన్ 4(1)(బి ) ప్రకారం కార్యాలయం ఎదుట పౌర సమాచార అధికారి (పి ఐ ఓ), అప్పీలేట్ అధికారుల పేర్లు, హోదాలు, ఫోన్ నంబర్లతో కూడిన బోర్డులను ఏర్పాటు చేయాలని ఎంఈఓ నాగేశ్వరరావు కి ఇప్పటికే స్వయంగా నాలుగు సార్లు విజ్ఞప్తి చేసినట్లు తెలిపారు. బాధ్యతాయుతమైన పదవిలో ఉండి నాలుగు సార్లు కోరినా ఏమాత్రం పట్టించుకోకపోవడం ఆయన అలసత్వానికి నిదర్శనమని మండిపడ్డారు. సమాచార బోర్డు లేకపోవడం వల్ల మండల పరిధిలోని ఉపాధ్యాయులు, విద్యార్థులు, సామాన్య ప్రజలు సమాచారం కోసం ఏ అధికారిని సంప్రదించాలో తెలియక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

పలుమార్లు చెప్పినా నిబంధనలను లెక్కచేయని ఎంఈఓ నాగేశ్వరరావుపై జిల్లా కలెక్టర్, జిల్లా విద్యాశాఖ అధికారి (డి ఈ ఓ), పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్‌కు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేయనున్నట్లు హెచ్చరించారు. అంతేకాకుండా రాష్ట్ర సమాచార కమిషన్‌లో సెక్షన్ 20 కింద కఠిన క్రమశిక్షణ చర్యలతో పాటు జరిమానా విధించాలని పిటిషన్ దాఖలు చేస్తామని స్పష్టం చేశారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఎంఆర్‌సీ కార్యాలయం వద్ద యుద్ధప్రాతిపదికన ఆర్టీఐ బోర్డును ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో.ఆర్ టి ఐ ఎస్ ఎస్.నాయకులు ఎండి సిరాజ్ పాల్గొన్నారు.

## ఆసాంఘిక శక్తులపై ఉక్కుపాదం మోపుతాం,
## జైపూర్ సిఐ కె. నవీన్ కుమార్,





**జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 18, 2026:**

రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని జైపూర్ సర్కిల్ పోలీస్ ఆధ్వర్యంలో శుక్రవారం రోజున జైపూర్ మండలంలోని వేలాల గ్రామంలో కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం నిర్వహించారు, వేలాల గ్రామానికి చేరుకున్న పోలీస్ అధికారుల బృందం గ్రామంలోని ప్రతి ఇంటిని క్షుణ్ణంగా తనిఖీ చేశారు, పోలీస్ తనిఖీల్లో పత్రాలు లేని 62 మోటార్ సైకిళ్ళు, ఐదు ఆటోలు, ఒక కారు, ఒక ట్రాక్టర్, అక్రమ మద్యం కలిగిన ముగ్గురు వ్యక్తుల దగ్గర నుండి 32 బీర్లు, 28 కోటర్ సీసాలు, పోలీసులు స్వాధీనం చేసుకున్నారు ఈ సందర్భంగా వేలాల గ్రామస్తులను ఉద్దేశించి జైపూర్ సిఐ కె. నవీన్ కుమార్, ఎస్సై ఎల్. భూమేష్, మాట్లాడుతూ గంజాయి, మత్తు పదార్థాల వినియోగం, నిల్వ, సరఫరా, అక్రమ రవాణా, విక్రయం వంటి చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమని, గంజాయి, మాదకద్రవ్యాలు, చట్ట వ్యతిరేక కార్యకలాపాల్లో ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా ప్రమేయం ఉన్న వారిపై కఠిన చర్యలు తప్పవని, శాంతి భద్రతలకు భంగం కలిగించే, ప్రజలను భయాందోళనలకు గురి చేసే, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తుల విషయంలో రాజీ పడే ప్రసక్తే లేదని, మహిళల భద్రత, సైబర్ మోసాల నివారణ, సోషల్ మీడియా భద్రత, ట్రాఫిక్ నిబంధనలు, డయల్-112, సేవలపై, సీసీ కెమెరాల ప్రాధాన్యతను వివరించి, వేలాల గ్రామంలోని ప్రధాన కూడళ్ళు, ప్రవేశ, నిష్క్రమణ మార్గాలు, నివాస ప్రాంతాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని, వినాయక చవితి సందర్భంగా నిర్వహించే ఉత్సవాలు, శోభాయాత్ర, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా ప్రశాంత వాతావరణంలో జరిగేలా ప్రజలు పోలీసులకు సహకరించాలని, పోలీసులకు, ప్రజలకు మధ్య సత్సంబంధాలను మరింత బలోపేతం చేయడమే కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమాల ప్రధాన ఉద్దేశమని అన్నారు, ఈ కార్యక్రమంలో జైపూర్ సర్కిల్ పరిధిలోని పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి 19 లక్షల నిధులు విడుదల: ఎంపీడీవో సంకీర్త్.

**జన సముద్రం న్యూస్ ,పినపాక నియోజకవర్గం ప్రతినిధి, సెప్టెంబర్ 18 .**



పినపాక ప్రాథమిక ఆరోగ్య కేంద్ర అభివృద్ధికి జిల్లా పరిషత్ నుంచి ?19 లక్షల నిధులు మంజూరైనట్లు పినపాక మండల పరిషత్ అభివృద్ధి అధికారి (ఎంపీడీవో) సంకీర్త్ వెల్లడించారు. శుక్రవారం ఆయన స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు సందర్శించి, ఆస్పత్రిలోని మౌలిక సదుపాయాలు, వైద్య సేవల తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ మంజూరైన నిధులతో ఆరోగ్య కేంద్రంలో అత్యంత ముఖ్యమైన మౌలిక వసతులు, కావలసిన మెడికల్ మెటీరియల్ సేకరించనున్నట్లు తెలిపారు. నిధుల కేటాయింపు, ఆస్పత్రికి తక్షణమే కావాల్సిన అవసరాలపై మెడికల్ ఆఫీసర్‌తో ప్రత్యేకంగా చర్చించారు.

ఆరోగ్య కేంద్రానికి కావాల్సిన ప్రధాన అవసరాలు:
అత్యవసర కేసులు, రోడ్డు ప్రమాద బాధితులు, పాయిజన్, కేసులకు తక్షణ ప్రథమ చికిత్స అందించడానికి వీలుగా ప్రత్యేక షెడ్డును ఏర్పాటు చేయాలని, రక్త పరీక్షలకు సంబంధించిన ఆధునిక పరికరాలను అందుబాటులోకి తేనున్నట్లు వెల్లడించారు. ఆస్పత్రికి వచ్చే రోగులు, వారి బంధువులకు ఇబ్బంది కలగకుండా స్వచ్ఛమైన తాగునీటి సదుపాయాన్ని ఏర్పాటు చేయాలని వివరించారు.

వైద్యులు కోరిన సదుపాయాలన్నింటినీ ఈ నిధుల ద్వారా త్వరలోనే ఏర్పాటు చేసి, ప్రజలకు మరింత నాణ్యమైన వైద్య సేవలు అందుబాటులోకి తెస్తామని ఎంపీడీవో హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అధికారి (ఎంపీఓ) వెంకటేశ్వర్లు, పినపాక సర్పంచ్ అలివేలు, ఆస్పత్రి వైద్య సిబ్బంది, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## మూడు మండలాల నుండి టిఆర్ఎస్ పార్టీలోకి భారీగా చేరికలు





**జనసముద్రం రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 18**

సిరిసిల్ల నియోజకవర్గం లోని ఎల్లారెడ్డిపేట మండలంలో మహిళా సీనియర్ నాయకురాలు, బొమ్మన వేణి పరుశరాములు, కదిరే రేణుక, కదిరే భాస్కర్ గౌడ్ ఆధ్వర్యంలో, వీర్నపల్లి మండలం నుండి సీనియర్ నాయకులు బండి శ్రీహరి,. మండేపల్లి రవి ముదిరాజ్ ఆధ్వర్యంలో గంభీరావుపేట మండలం నుండి బందెల రాజు ఆధ్వర్యంలో, పలు గ్రామాల నుండి యువ నాయకుడు సయ్యద్ జావిద్ ఆధ్వర్యంలో ఎల్లారెడ్డిపేట మండలంలోని బొప్పాపూర్ గ్రామంలో శుక్రవారం సాయంత్రం దాదాపు 200 మంది స్వచ్ఛందంగా తెలంగాణ రక్షణ సేన పార్టీలో చేరడం జరిగింది. టిఆర్ఎస్ లో చేరడానికి వచ్చిన కార్యకర్తలను సిరిసిల్ల నియోజకవర్గ ఇన్చార్జ్ మజీద్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈనెల 20న కొడంగల్ లో కవితక్క పాంచ జన్య సంకల్ప సభ నిర్వహించడం జరుగుతుందని, ఈ సభలో అందరూ స్వచ్ఛందంగా పాల్గొని విజయవంతం చేయాలని, రాష్ట్ర అభివృద్ధి కోసం ప్రజల సంక్షేమం కోసం టిఆర్ఎస్ పార్టీ చీఫ్ కవితక్క అహర్నిశలు కృషి చేయడం జరుగుతుందన్నారు. ముఖ్యంగా మహిళలు, యువకులు కవితక్కకు బ్రహ్మరథం పట్టడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా మజీద్ మాట్లాడుతూ తెలంగాణ రక్షణ సేన పార్టీ చీఫ్ కల్వకుంట్ల కవితక్క ప్రజల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం శ్రమించడం జరుగుతుందని, ఉద్యమకారుల, సింగరేణి కార్మికుల, ఆటో కార్మికుల, నిరుద్యోగుల పక్షాన, నేరెళ్ల బాధితులకు న్యాయం, పోలీసు ఉద్యోగాల పెంపు ఇంకా ప్రజా సమస్యల పరిష్కారం చేయాలంటూ ఉద్యమాలు చేసి వాటి పరిష్కారానికి కృషి చేయడం జరిగిందన్నారు. కవితక్క ప్రతిపాదిస్తున్న పాంచజన్య పథకాలు, ఉచిత విద్య, ఉచిత వైద్యం, రైతు సంక్షేమం, ఉపాధి అవకాశాలు, సామాజిక న్యాయం వంటి ప్రజా సంక్షేమ విధానాలకు ఆకర్షితులై స్వచ్ఛందంగా ప్రజలు ముందుకు రావడం జరుగుతుందన్నారు. మహిళలు, యువకులు, ప్రజలు పార్టీలో చేరడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. 2029లో తెలంగాణకు కల్వకుంట్ల కవితక్కను ముఖ్యమంత్రి చేయడమే మన అందరి లక్ష్యం అన్నారు. కవితక్క ఆశయాలు, పాంచజన్య సూత్రాలను ప్రతి గ్రామానికి, ప్రతి ఇంటికి తీసుకెళ్ళి, మహిళలు, యువత పెద్ద సంఖ్యలో రాజకీయాల్లోకి రావాలన్నారు. సామాజిక న్యాయం, సంక్షేమం, అభివృద్ధి లక్ష్యంగా తెలంగాణ రక్షణ సేన పార్టీని బలోపేతం చేయాలని మజీద్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ సీనియర్ నాయకులు బైరి రాజేష్, మల్లవ్వ, లాస్య, లచ్చవ్వ, బొమ్మన వేణి పద్మ, పుష్పలత, ఎల్లవ్వ, మంజుల, పూజిత, అల్లే సత్తవ్వ, నర్సయ్య, అనసూయ, గంగారాణి, బుధవ్వ, నిమ్మల లావణ్య, మాధవి, అఖిల, తమ్మినవేని మల్లయ్య, ఈశ్వరవ్వ, శిరీష, దుర్గమ్మ, జ్యోతి, ముస్తాబాద్ మండల నాయకులు మార్వాడి దేవరాజు పాల్గొన్నారు

## భీమారం ఐ.బి, గణేష్ మండలి వద్ద కుంకుమ పూజలు,

**జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 18,2026:**





భీమారం మండల కేంద్రంలోని ఆవుడం ఎక్స్ రోడ్ వద్ద గల ఐ.బి, గణేష్ మండలి వద్ద శుక్రవారం రోజున భీమారం కోదండ రామాలయం అర్చకులు తిరునగరి, ప్రవీణాచార్యుల ఆధ్వర్యంలో మహిళలు కుంకుమ పూజా కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు, ఈ సందర్భంగా అర్చకులు తిరునగరి, ప్రవీణాచార్యులు, మాట్లాడుతూ గణేష్ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా గణేష్ మండపం వద్ద మహిళలు కుంకుమ పూజలు నిర్వహించడం చాలా శుభసూచకమని, కుటుంబ శ్రేయస్సు, ప్రజల శ్రేయస్సు కోసం ఇలాంటి కార్యక్రమాలు నిర్వహణ ఎంతో ఉపయోగపడుతుందని, ప్రతి ఒక్కరూ దైవభక్తి కలిగి ఉండాలని, మహిళలు ఇదేవిధంగా భక్తి కార్యక్రమాలను నిర్వహించాలని వారు సూచించారు, ఈ కార్యక్రమంలో స్థానిక గణేష్ మండలి సభ్యులు, యువకులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## మహా అన్నదాన కార్యక్రమాన్ని 23 వ వార్డు కౌన్సిలర్ అట్లూరి హరిబాబు మంజుల ప్రారంభించినారు

**జన సముద్రం న్యూస్ సెప్టెంబర్ 19 సూర్యపేట జిల్లా హుజూర్నగర్ నియోజకవర్గం రిపోర్టర్ అలవాల రవి**



సూర్యాపేట జిల్లాలోని హుజూర్ నగర్ మున్సిపాలిటీ పరిధిలో గల 19 వ వార్డు శ్రీనగర్ కాలనీలో కాంగ్రెస్ పార్టీ నాయకులు అట్లూరి హరిబాబు ఇంటిముందు ఏర్పాటుచేసిన శ్రీ మహా గణపతి మండపం వద్ద సెప్టెంబర్ 18 శుక్రవారం నాడు మధ్యాహ్నం మహా అన్నదానం నిర్వహించిన 23 వార్డు కౌన్సిలర్ శ్రీమతి అట్లూరి మంజుల హరిబాబు,కమిటీ సభ్యులు. ఈ కార్యక్రమానికి హాజరైన హుజూర్నగర్ మున్సిపల్ పాలకవర్గం మరియు వివిధ పార్టీల నాయకులు ప్రముఖులు.

ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఉమ్మడి నల్లగొండ జిల్లా డిసిసి మాజీ ఉపాధ్యక్షులు షేక్ .మహమ్మద్ మన్సూర్ అలీ.9848740786.

## కలెక్టర్ కృతిక శుక్లా ను మర్యాదపూర్వకంగా కలిసిన నూతన జిల్లా మెప్మా పీడీ



**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, నర్సరావుపేట, సెప్టెంబర్ 18:** లపల్నాడు జిల్లా మెప్మా పీడీగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన వెంకటేశ్వర్లు శుక్రవారం పల్నాడు జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా ను కలెక్టర్ కార్యాలయంలోని ఆమె ఛాంబర్ లో మర్యాదపూర్వకంగా కలిసి పూల బొకేను అందజేశారు.

## పేద కుటుంబానికి అండగా కూటమి ప్రభుత్వం.. సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా 5.09 లక్షల ఆర్థిక సహాయం



**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, దుర్గి మండలం, సెప్టెంబర్ 18:** దుర్గి మండలంలోని ఓబులేశునిపల్లె గ్రామానికి చెందిన మన్నెం రామయ్య అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందారు. ఆయన కుటుంబ సభ్యులు సీఎం రిలీఫ్ ఫండ్‌కు దరఖాస్తు చేసుకోగా, ప్రభుత్వం స్పందించి ?5,09,000 ఆర్థిక సహాయాన్ని మంజూరు చేసింది. మంజూరైన సీఎంఆర్ఎఫ్ సహాయాన్ని తెలుగుదేశం పార్టీ యువ నాయకులు గ్రామ అధ్యక్షులు ఉన్నం మహేష్ చౌదరి మన్నెం రామయ్య కుటుంబ సభ్యులకు శుక్రవారం అందజేశారు. కష్టకాలంలో అండగా నిలవడం.. బాధిత కుటుంబానికి భరోసా ఇవ్వడం.. ఇదే ప్రజా సేవకు నిజమైన అర్థం అంటూ స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.

## ఎద్దుల శ్రీను కుటుంబానికి ఆర్థిక సహాయం

**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, మాచర్ల, సెప్టెంబర్ 18:** మాచర్ల నియోజకవర్గ శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానంద రెడ్డి ఆదేశాల మేరకు మాచర్ల పట్టణంలోని 8వ వార్డులో నివాసం ఉంటున్న ఎద్దుల శ్రీను అనారోగ్యం కారణంగా మరణించడం జరిగింది. విషయం తెలుసుకున్న మాచర్ల పట్టణ టీడీపీ సీనియర్ నాయకులు యెనముల కేశవరెడ్డి 10,000 రూపాయలు మరియు మద్దిగపు శ్రీనివాస్ రెడ్డి (బుల్లి రెడ్డి ) 10000 మట్టి ఖర్చుల నిమిత్తం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగం హనుమంతరావు పాల్గొని ఆర్థిక సహాయంను అందజేశారు.





## పోషకాహార మాసోత్సవాల్లో తల్లులకు అవగాహన తక్కువ ఖర్చుతో అధిక పోషకాహారం తీసుకోవాలి



**అర్ధవీడు సెప్టెంబర్ 18 (జన సముద్రం న్యూస్)**
అర్ధవీడు మండలంలోని అర్ధవీడు గ్రామం ఎస్సీ సెంటర్‌లోని అంగన్వాడీ కేంద్రం కోడ్ నంబర్ 138లో పోషకాహార మాసోత్సవాల్లో భాగంగా అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సీడీపీఓ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో సూపర్వైజర్ రమీజాబీతో పాటు పలువురు తల్లులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా సూపర్వైజర్ రమీజాబీ మాట్లాడుతూ తక్కువ ఖర్చుతో లభించే ఆహార పదార్థాలతో అధిక పోషకాహారం పొందే విధంగా తల్లులు అవగాహన పెంచుకోవాలని సూచించారు. అంగన్వాడీ కేంద్రాల ద్వారా ప్రభుత్వం అందిస్తున్న పోషకాహార వస్తువులను ప్రతి తల్లి సక్రమంగా వినియోగించుకోవాలని తెలిపారు. పిల్లల ఆరోగ్యకరమైన ఎదుగుదలకు పోషకాహారం ఎంతో అవసరమని, పిల్లలకు సమతుల్య ఆహారం అందించడంపై తల్లులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు. అలాగే నవచైతన్యం కార్యక్రమం గురించి తల్లులకు అవగాహన కల్పించారు.

పిల్లలు ఆరోగ్యంగా ఎదగడానికి అంగన్వాడీ కేంద్రాల సేవలను సద్వినియోగం చేసుకోవాలని, ప్రభుత్వం అందిస్తున్న పథకాలను ప్రతి ఒక్కరూ ఉపయోగించుకోవాలని సూపర్వైజర్ రమీజాబీ సూచించారు. కార్యక్రమంలో అంగన్వాడీ సిబ్బంది, తల్లులు పాల్గొన్నారు.

## కల్పనాయన చెరువు గ్రామంలో ఆకస్మిక తనిఖీ జిల్లా మలేరియా అధికారిరామచంద్రారెడ్డి




**రామాపురం జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 18**
రామాపురం. ఫి ఎహ్ .సి లోని ను తనిఖీ చేసి కల్పనాయి చెరువు నందుమలేరియా, డెంగ్యూ నివారణపై ప్రజలకు కలిగించారు ఫ్రైడే డ్రై డే కార్యక్రమంలో భాగంగా రామాపురం ౹ాऽజ పరిధిలోని గ్రామంలోకల్పనాయన చెరువు రామాపురం అన్నమయ్య జిల్లా మలేరియా అధికారి రామచంద్రారెడ్డి ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. కల్పనాయన చెరువు, ప్రాంతాలను సందర్శించి పరిసరాలను పరిశీలించారు. దోమల వృద్ధికి కారణమయ్యే నీటి నిల్వలు, పరిసరాల పరిశుభ్రత తదితర అంశాలను పరిశీలించారు.

అనంతరం గ్రామ ప్రజలకు మలేరియా, డెంగ్యూ వ్యాధుల నివారణ మరియు దోమల నియంత్రణపై విస్తృతంగా అవగాహన కల్పించారు. ఇళ్ల పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని, నీటి తొట్టెలు, డ్రమ్ములు, పాత టైర్లు, కొబ్బరి చిప్పలు తదితర వాటిలో నీరు నిల్వ కాకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు.ప్రతి శుక్రవారం ఇంటి పరిసరాలను పరిశీలించి “డ్రై డే” పాటించడం ద్వారా దోమల వృద్ధిని అరికట్టవచ్చని, ప్రజలందరూ ఆరోగ్య శాఖ సిబ్బందికి సహకరించాలని అధికారులు తెలిపారు.

ఈ కార్యక్రమంలో సబ్ యూనిట్ ఆఫీసర్ శ్రీ జయరామయ్య, డా. వినోద్ కుమార్, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ బి.రేఖానాయక్, హెల్త్ సూపర్‌వైజర్ ఉమా ఆరోగ్య కార్యకర్తలు క్రిస్టాఫర్, ఎన్ కవిత జయ ఎల్. హెచ్. పి. జయశ్రీ ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

గ్రామ ప్రజల ఆరోగ్య పరిరక్షణలో భాగంగా మలేరియా, డెంగ్యూ వ్యాధుల నివారణకు ప్రతి ఒక్కరూ తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుని, ప్రతి శుక్రవారం ఫ్రైడే డ్రై డేను తప్పనిసరిగా పాటించాలని ఆరోగ్య శాఖ అధికారులు కోరారు.

## రాక్షస పాలనలో టిడ్కో ఇళ్ళు సర్వనాశనం..! మెటిరియల్ దొంగలపై చర్యలు తప్పవు..!

**-అర్హులందరికీ పక్కా గృహాలు నిర్మించడమే లక్ష్యం..!**
**-మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి**

**జనసముద్రంన్యూస్, మాచర్ల, పల్నాడు జిల్లా, సెప్టెంబర్ 18:** వైసీపీ రాక్షస పాలనలో టిడ్కో ఇళ్లను సర్వనాశనం చేసి.., వేడుక చూశారని మాచర్ల శాసన సభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి మండిపడ్డారు.

శుక్రవారం స్థానిక వ్యవసాయ మార్కెట్ నందు హౌసింగ్ శాఖ ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొని, లబ్దిదారులకు గృహ నిర్మాణ మంజూరు పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.., పేద ప్రజలకు పక్కా గృహాలను నిర్మించాలని టీడీపీ ప్రభుత్వంలో ఆనాడు మాచర్ల పట్టణంలో టిడ్కో గృహాలను నిర్మిస్తే.., వైసీపీ అధికారంలోకి వచ్చిన తరువాత వాటిని పాడుపెట్టిందని ధ్వజమెత్తారు. మరోవైపు వైసీపీ నాయకులు దొంగలుగా మారి.., టిడ్కో ఇళ్ల నిర్మాణాలకు సిద్దంగా ఉంచిన ఇసుక, కంకర, సిమెంట్, ఇనుము దొంగలించి, ప్రభుత్వ ఖజానాకు గండికొట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అర్హులైన అందరికీ ఇళ్లు అందజేయడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం, ముఖ్యమంత్రి చంద్రబాబు శ్రమిస్తున్నారని చెప్పుకొచ్చారు. అనంతరం ప్రజాదర్బార్ నిర్వహించి ప్రజల నుంచి ఫిర్యాదుల అర్జీలను స్వీకరించి, తక్షణమే వాటిని పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. అనారోగ్యంతో బాధపడుతూ.. వైద్య సాయం కోసం వివరాలను నమోదు చేసుకున్న అర్హులకు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ కిరణ్ కుమార్, మున్సిపల్ కమిషనర్ వేణుబాబు, సీఐ వేణుబాబు, హౌసింగ్ డీఈ బాలజీ నాయక్, ఏఈ మరియదాసు, కూటమి పార్టీల నాయకులు యాగంటి మల్లిఖార్జునరావు, కజ్జం సైదయ్య, యెనుముల కేశవరెడ్డి, కంభంపాటి అనిల్ కుమార్, బృంగా రమణారావు, మాచర్ల పట్టణ టీడీపీ అధ్యక్షులు కొమెర దుర్గారావు, వజ్రం నాయక్, గుత్తి వెంకట్రామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.







## ప్రధాని మోడీ జన్మదిన పురస్కరించుకొనిరుద్రరాజు ఆధ్వర్యంలో ఆశీర్వాద దీపం

**ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్, సెప్టెంబర్ 18:**
ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రజా జీవితంలో 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఆయనకు కృతజ్ఞతలు తెలియజేస్తూ ‘ఆశీర్వాద దీపం’ కార్యక్రమాన్ని గురువారం రాత్రి ఒంటిమిట్ట శ్రీ కోదండ రామాలయం వద్ద బిజెపి ఒంటిమిట్ట మండల అధ్యక్షులు రుద్రరాజు భాను ప్రకాష్ రాజు ఆధ్వర్యంలో కూటమి నేతలతో కలిసి నిర్వహించారు. పార్టీలకు అతీతంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, స్థానిక ప్రజలు పాల్గొని 1001 దీపాలను వెలిగించారు. ఆలయ ప్రాంగణంలో భక్తి వాతావరణం నెలకొనగా ‘జై శ్రీరామ్’ నినాదాలతో కార్యక్రమం కొనసాగింది.

కార్యక్రమానికి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగోత రమేష్ నాయుడు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆలయం వద్ద కూటమి పార్టీ నేతలతో కలిసి 1001 దీపాలను వెలిగించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ మోదీ దీర్ఘకాలిక ప్రజా జీవితాన్ని ప్రస్తావించారు. దేశ అభివృద్ధి, ప్రజా సంక్షేమం, మౌలిక సదుపాయాలు, సాంకేతిక రంగం, అంతర్జాతీయ స్థాయిలో భారతదేశ ప్రాధాన్యత వంటి అంశాలపై ఆయన పాలనలో చేపట్టిన చర్యలను వారు ప్రస్తావించారు. ప్రధాని మోదీ ప్రజా జీవితంలో వివిధ బాధ్యతలు నిర్వహిస్తూ దేశ రాజకీయాల్లో కీలక పాత్ర పోషించారని నాయకులు పేర్కొన్నారు. దేశ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేస్తున్న నాయకుడిగా ఆయనను పలువురు కొనియాడారు. ప్రజాసేవలో ఆయన కొనసాగుతున్న ప్రయాణానికి కృతజ్ఞతలు తెలియజేస్తూ ఆశీర్వాద దీపాలు వెలిగించడం కార్యక్రమం ఉద్దేశమని నిర్వాహకులు తెలిపారు.

కార్యక్రమంలో కడప జిల్లా బీజేపీ జిల్లా ఇన్‌చార్జి చిట్టిబాబు, బీఎల్ఏ-1 నరేంద్ర రాజు, రాష్ట్ర కిసాన్ మోర్చా కార్యవర్గ సభ్యులు హిమగిరినాథ్, జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు సునీత నారాయణ వర్మ, ఒంటిమిట్ట మండల బీజేపీ అధ్యక్షుడు రుద్రరాజు భానుప్రకాష్ రాజు, ఒంటిమిట్ట మండల టీడీపీ అధ్యక్షుడు గజ్జల నర్సింహారెడ్డి పాల్గొన్నారు. చెరువు సంఘం చైర్మన్ పాటూరు గంగిరెడ్డి, గురుజీ వర్మ, బీజేవైఎం టౌన్ అధ్యక్షుడు పవన్ కుమార్, బీజేపీ మాజీ మండల అధ్యక్షుడు శివరాజు, టీడీపీ నేత బొబ్బిలి రాయుడు, రఘురామిరెడ్డి ప్రభాకర్ రాజు, శ్రీకాంత్ వర్మ, జగదీష్, నక్కల శ్రీనివాసులు, చరణ్ తదితరులు హాజరయ్యారు. రాచపల్లి గ్రామ ప్రజలతో పాటు ఒంటిమిట్ట మండల పరిధిలోని మోదీ అభిమానులు, కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. 1001 దీపాలతో ఆలయ ప్రాంగణం వెలుగులతో నిండగా, నాయకులు, కార్యకర్తలు పరస్పరం శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ప్రజాసేవలో మోదీ ప్రయాణం కొనసాగాలని ఆకాంక్షించారు.







## పౌష్టికాహారంతో సంపూర్ణ ఆరోగ్యం సూపర్వైజర్ హుస్సేనమ్మ

**లక్కిరెడ్డిపల్లి జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 18**
లక్కిరెడ్డిపల్లి మండలంలోని పందిళ్ళపల్లి గ్రామంలో బురుజు పల్లి అంగన్వాడి కేంద్రం నందు సూపర్వైజర్ హుస్సేన్ అమ్మ ఆధ్వర్యంలో రాష్ట్రీయ తొమ్మిదవ మాసయో కార్యక్రమం నిర్వహించడం జరిగినది ఐసిడిఎస్ సూపర్వైజర్ హుస్సేన్ అమ్మ మాట్లాడుతూ గర్భవతులు బాలింతలు ఆరు సంవత్సరాల లోపు పిల్లలు




పౌష్టికాహారం తీసుకోవడం వలన సంపూర్ణ ఆరోగ్యం వస్తుందని తెలియజేశారు పాలు గుడ్లు, ఆకుకూరలు కూరగాయలు, పండ్లు పప్పు దినుసులు, తీసుకోవడం వలన సంపూర్ణ పౌష్టికాహారం లభిస్తుందని ఆమె గర్భవతులకు బాధితులకు తెలియజేశారు ఈ కార్యక్రమంలో అంగన్వాడి వర్కర్ చాన్దానెమ్మ గర్భవతులు బాలింతలు తదితరులు పాల్గొన్నారు

## భీమవరం నియోజకవర్గ అభివృద్ధి లక్ష్యం
## రూ 4 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే అంజిబాబు , కేంద్ర మంత్రి శ్రీనివాస వర్మ

**భీమవరం సెప్టెంబర్ 18 జనసముద్రం ప్రతినిధి ధనుంజయ్**
భీమవరం 4, 5వ వార్డుల్లో రూ 4 కోట్లతో పలు అభివృద్ధి పనులకు రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్ ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు), కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమల శాఖ సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మ శుక్రవారం శంకుస్థాపన చేశారు. భీమవరం మున్సిపాలిటీ పరిధిలోని 4, 5వ వార్డులలో సిసి రోడ్లు, డ్రైనేజీ నిర్మాణం, త్రాగునీరు లాంటి మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పనకు సుమారు రూ 4 కోట్లతో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. కేంద్ర మంత్రి శ్రీనివాసవర్మ మాట్లాడుతూ ఎంపీ నిధులతోపాటు ప్రభుత్వ సాధారణ నిధులను సద్వినియోగం చేస్తూ భీమవరం నియోజక వర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపించేందుకు ఎమ్మెల్యే రామాంజనేయులుతో కృషి చేస్తామని స్పష్టం చేశారు. ఇందులో భాగంగానే 4, 5వ వార్డుల్లో సీసీ రోడ్లు, డ్రైనేజీల నిర్మాణంతో పాటు, త్రాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేలా ప్రత్యేక మంచినీటి పైప్ లైన్ నిర్మాణ పనులను ప్రారంభించినట్లు ఆయన తెలిపారు. ఎమ్మెల్యే అంజిబాబు మాట్లాడుతూ అభివృద్ధి పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని, నిర్దేశించిన గడువులోగా పనులను పూర్తి చేసి ప్రజలకు త్వరితగతిన అందుబాటులోకి తీసుకురావాలని అన్నారు. కూటమి నాయకులు కార్యకర్తలు అభిమానులు వీర మహిళలు తెలుగు మహిళలు పాల్గొన్నారు.







## కారంపూడి లో జరిగిన డాన్స్ బేబీ డాన్స్ కార్యక్రమం

**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, కారంపూడి, సెప్టెంబర్ 18:**
కారంపూడి పట్టణంలోని టూ టౌన్ సెంటర్ నందు వినాయక చవితి సందర్భంగా ఏర్పాటు చేసిన వినాయకుడి విగ్రహం వద్ద మూడవ రోజు డాన్స్ బేబీ డాన్స్ కార్యక్రమంను ఘనంగా నిర్వహించారు. పట్టణ టీడీపీ మాజీ అధ్యక్షులు కటికల బాలకృష్ణ హారతిచ్చి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కటికల అనిల్ పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు మరియు డాన్స్ బేబీ డాన్స్ బృందం పాల్గొన్నారు.



## ప్రజా సమస్యలపై లక్కిరెడ్డిపల్లి తహసిల్దారు ని కలిసిన మండల అధ్యక్షుడు యనమల మదన్మోహన్






**లక్కిరెడ్డిపల్లి జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 18**
లక్కిరెడ్డిపల్లి మండలంలోని భూములు రీసర్వే చేసిన తర్వాత రైతులు ఎదుర్కొంటున్న భూ సమస్యలను తహసిల్దారు క్రాంతి కుమార్ ని కలసి వివరించిన మండల అధ్యక్షుడు యనమల మదన్మోహన్

రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలిగించకుండా భూ సమస్యలను వీలైనంత త్వరగా పూర్తి చేయాలని తహసిల్దారు క్రాంతి కుమార్ ని కోరిన మండల అధ్యక్షుడు యనమల మదన్ మోహన్ ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## తేనేటి విందులో పాల్గొన్న మండల అధ్యక్షుడు యనమల మదన్మోహన్

**లక్కిరెడ్డిపల్లి జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 18**
బి ఎర్రగుడి గ్రామం పుటకాలవాండ్ల పల్లికి చెందిన టిడిపి సీనియర్ కార్యకర్త పోగుల చిన్నయ్య నూతనంగా నిర్మించిన నివాసానికి యనమల మదన్మోహన్ ,తేనేటి విందు లో పాల్గొనడం జరిగింది విందు కార్యక్రమం లో తెలుగుదేశం పార్టీ నాయకులు,కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు



## శ్రీ శ్రీ శ్రీ వరసిద్ధి వినాయక విగ్రహనికి పూజలు నిర్వహించిన మండల అధ్యక్షుడు యనమల మదన్మోహన్





**లక్కిరెడ్డిపల్లి జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 18**
బి ఎర్రగుడి గ్రామం పుటకాల వాండ్లపల్లి కాలనీ వాస్తవ్యుల ఆహ్వానం మేరకు.. కాలనీ నందు వెలసిన శ్రీ శ్రీ శ్రీ వరసిద్ధి వినాయక విగ్రహాన్ని సందర్శించి, ప్రత్యేక పూజలు నిర్వహించిన మండల అధ్యక్షుడు యనమల మదన్మోహన్ కరువు ప్రాంతమైన లక్కిరెడ్డిపల్లి మండలంలో వర్షాలు బాగా కురిసి, రైతులు సుభిక్షంగా ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకోవడం జరిగిందిలి ఈ కార్యక్రమం లో జడ్పీటీసీ అంబ్బా బతుని రెడ్డెయ్య, మండల తెలుగుదేశం క్లస్టర్ సుంకరపు జయరాం సర్పంచ్ లక్ష్మీనారాయణ, కావలి ఆంజనేయులు, వట్టికాళ్ల వెంకటరమణ,జానకిడు ఆంజనేయులు, రాజు, రమణ తెలుగుదేశం కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు

## శివ సాయి హోటల్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న యనమల మదన్మోహన్





**లక్కిరెడ్డిపల్లి జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 18**
కోనంపేట గ్రామానికి చెందిన టిడిపి కార్యకర్త తమ్మిశెట్టి మల్లికార్జున ఆహ్వానం మేరకు శివ సాయి హోటల్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మండల అధ్యక్షుడు యనమల మదన్మోహన్
రిబ్బన్ కట్ చేసి, శివ సాయి హోటల్ ను ప్రారంభించి, మల్లికార్జున కి హృదయపూర్వక హార్దిక శుభాకాంక్షలు తెలియజేసి హోటల్ బాగా జరిగి ఆర్థికంగా స్థిరపడాలని ఆయన తెలిపారుఈ కార్యక్రమంలో జడ్పిటిసి అంబా బతిన్‌రెడ్డయ్య,సుంకారపుజయరాందేవనాథరెడ్డి,లక్ష్మీనారాయణ, కావలి ఆంజనేయులు తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారులి

## ప్రభుత్వం అందించిన సబ్సిడీ ఉలవలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి మదన్ మోహన్

**లక్కిరెడ్డిపల్లి మండలం జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 18**
లక్కిరెడ్డిపల్లి టౌన్ మరియు దీన్నేపాడు గ్రామంలో రైతు భరోసా కేంద్రంలో మన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రైతులకు తక్కువ ధరకే నాణ్యమైన సబ్సిడీ ఉలవలను అర్హులైన రైతులందరికీ తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు మదన్మోహన్ చేతుల మీదుగా పంపిణీ చేయడం జరిగిందిలి
యనమల మదన్ మోహన్ మాట్లాడుతూ... ప్రభుత్వం అందించే తక్కువ ధర కలిగిన నాణ్యమైన సబ్సిడీ ఉలవలు ప్రతి గ్రామంలోనూ రైతు భరోసా కేంద్రంలో అందుబాటులో ఉంటాయి. కావున అర్హులైన రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు
ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ షఫీ నాయక్, సుంకరపు జయరాం, మల్లి, కావలి ఆంజనేయులు, ఏ ఎస్ బాలసుబ్రమణ్యశ్రీ,లక్కిరెడ్డిపల్లి టౌన్ మరియు దిన్నెపాడు గ్రామం,టిడిపి నాయకులు, కార్యకర్తలు, రైతులు తదితరులు పాల్గొన్నారులి




## వైభవంగా గణేష్ విగ్రహ నిమజ్జనం

**జనసముద్రం న్యూస్ పల్నాడు జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 18**
విజయపురిసౌత్: స్థానిక లాంచీ స్టేషన్ లో టూరిజం ఉద్యోగుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహ నిమజ్జన కార్యక్రమం శుక్రవారం వైభవంగా జరిగింది.
ముందుగా వినాయక విగ్రహం వద్ద భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.మధ్యాహ్నం కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.వినాయకుడి విగ్రహాన్ని గ్రామపురవీధుల్లో ఊరేగింపు జరిపారు.అనంతరం సాగర్ కృష్ణా జలాశయం లో గణేష్ విగ్రహాన్ని నిమజ్జనం చేశారు.ఈ కార్యక్రమంలో పర్యాటక శాఖ ఉద్యోగులు దత్తు,పులుసు వీరారెడ్డి శ్రీను,బాలాజీ,ఫణి,వెంకటేశ్వర్లు,వెంకటలక్ష్మీ, నాగమణి,శోభారాణి, మల్లికార్జున,చంద్రమ్మ, గురవయ్య తదితరులు పాల్గొన్నారు.





## సాలర్ ను నిర్మించుకోండి విద్యుత్తును ఆదా చేయండి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ డేవిడ్ లివింగ్ స్టోన్

**లక్కిరెడ్డిపల్లి జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 18**
మన దేశ ప్రధాని నరేంద్ర మోడీ గారి 76 వ జన్మదినం సందర్భంగా ఆంధ్రప్రదేశ్ దక్షిణ ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ ఆధ్వర్యంలో ఈ రోజు మండల సభా భవనంలో అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడమైనది. ఈ కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ డేవిడ్ లివింగ్ స్టోన్ మాట్లాడుతూ
పీఎం సూర్య ఘర్: ముఫ్త్ బిజిలీ యోజన గ్రావీ ాాబతీఋ +ఫ్ఘుతీ వీబట్ దీఱయశ్రీఱ ెశీయఱఋ) అనేది ఇళ్లపైకప్పులపై (=శీశీట్‌శీజూ ాశీశ్రీఘుతీ) సోలార్ ప్యానెల్స్ ఏర్పాటు చేసుకునేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన అద్భుతమైన పథకం.ముఖ్య ఉద్దేశ్యంనెలకు 300 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందించడం.విద్యుత్ బిల్లుల భారం తగ్గించి, గ్రీన్ ఎనర్జీని (హరిత శక్తి) ప్రోత్సహించడం అని అని తెలియజేశారు. తర్వాత సబ్సిడీ వివరాలు బ్యాంక్ అధికారులు క్రింద విధంగా తెలియజేశారు.
సబ్సిడీ వివరాలు :-సోలార్ ప్లాంట్ ఏర్పాటుకు కేంద్ర ప్రభుత్వం నుండి గరిష్టంగా రూ. 78,000 వరకు సబ్సిడీ లభిస్తుంది.
1 కిలోవాట్ యూనిట్‌కు రూ. 30,000, 2 కిలోవాట్లకు రూ. 60,000 మరియు 3 కిలోవాట్లు లేదా అంతకంటే ఎక్కువ సామర్థ్యానికి రూ. 78,000 చొప్పున సబ్సిడీ నేరుగా లబ్ధిదారుల బ్యాంక్ ఖాతాలో జమ అవుతుంది.అంతేకాకుండా, సుమారు 7% వడ్డీతో కొల్లాటరల్-ఫ్రీ (హామీ లేని) బ్యాంక్ రుణాలు కూడా అందుబాటులో ఉన్నాయి. దరఖాస్తు చేసుకునే విధానంఅధికారిక వెబ్‌సైట్ ాావీ ాాబతీఋ +ఫ్ఘుతీ ాాశీతీఘ్రీ ను సందర్శించండి.కన్స్యూమర్ పేజీలోకి వెళ్లి మీ రాష్ట్రం, డిస్కం (ఱ×ూజూవీ), కన్స్యూమర్ నంబర్, మొబైల్ నంబర్ వివరాలతో రిజిస్ట్రేషన్ చేసుకోండి.లాగిన్ అయి సోలార్ రూఫ్‌టాప్ కోసం దరఖాస్తు చేయండి.డిస్కం నుండి ఫీజిబులిటీ (ఫీఋుంఱఎఱశ్రీఱ్‌ఎ) అప్రూవల్ వచ్చిన తర్వాత, రిజిస్టర్డ్ వెండర్ ద్వారా ప్లాంట్ ఇన్‌స్టాల్ చేయించుకోవాలి.ఇన్‌స్టాలేషన్ పూర్తయ్యాక నెట్ మీటర్ పెట్టి, పోర్టల్ ద్వారా కమిషనింగ్ సర్టిఫికేట్ పొందాలి.రిపోర్ట్ అందిన తర్వాత మీ బ్యాంక్ వివరాలు సమర్పిస్తే సబ్సిడీ అమౌంట్ మీ ఖాతాలో జమ అవుతుంది అనే బ్యాంకు అధికారులు తెలియజేశారు.
ఈ కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ డేవిడ్ లివింగ్ స్టోన్, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నాదమునిస్వామి, లక్కిరెడ్డిపల్లి అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ హరినాథ్, రామాపురం అసిస్టెంట్ ఇంజనీర్ శ్రీనివాసులు మెయిన్ స్టేట్ బ్యాంక్ మేనేజర్ హరిప్రసాద్ కుర్నూతుల స్టేట్ బ్యాంక్ మేనేజర్ గోవర్ధన్, ఆంధ్ర ప్రదేశ్ బ్యాంక్ మేనేజర్ తేజస్వినీ , బిజెపి మండల అధ్యక్షుడు రాజు, కృష్ణా, పృధ్వీ, యనమల విశ్వనాథ్, తెలుగు యువత అధ్యక్షుడు కొలిమి పక్కిరయ్య విద్యుత్ సిబ్బంది, సోలార్ వెండార్స్ మరియు సోలార్ వినియగదారులు పాల్గొన్నారు.





## అంబేద్కర్ పై కల్పిత నాయకుడు అనే పుస్తకాన్ని రాసిన హమారా ప్రసాద్ ను బహిరంగంగా ఉరి తీయాలి---ప్రజా సంఘాల డిమాండ్.

**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, మాచర్ల, సెప్టెంబర్ 18:**
ప్రపంచ మేధావి, నవభారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ప్రపంచ దేశాల కంటే పెద్ద రాజ్యాంగాన్ని ఇచ్చి దళిత బహుజనుల కోసం ఎస్సీ, ఎస్టీ, బీసీ రిజర్వేషన్లు ఓటు హక్కు కల్పించిన మహానుభావుడు. స్వాతంత్రం వచ్చి 80 సంవత్సరాల అయినప్పటికీ బాబా సాహెబ్ అంబేద్కర్ మీద భారత రాజ్యాంగం మీద ఈ విధంగా తప్పుడు రాతలు రాయటం హమారా ప్రసాద్ పై పీడీ యాక్ట్ కింద కేసు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ప్రజాసంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. అలాగే భారత రాజ్యాంగంలో ఎన్నో చట్టాలు తీసుకొచ్చి పరిపాలన విధానాన్ని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం ద్వారా పరిపాలన విధానం నడుస్తుంది. ఈ కార్యక్రమంలో దళిత బహుజన భీమ్ సేన రాష్ట్ర అధ్యక్షులు పేరుపోగు జార్జి, దళిత బహుజన సంక్షేమ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు మరియు పల్నాడు జిల్లా ఎస్సీ,ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ మెంబర్ కుక్కమూడి ప్రసాద్, శ్రీ వీరబ్రహ్మేంద్ర జాతీయ ప్రజా హక్కుల పరిరక్షణ సమితి జాతీయ అధ్యక్షులు గురజాల అప్పారావు, సీనియర్ దళిత నాయకుడు కడియం అన్నారావు, మాల మహానాడు మాచర్ల పట్టణ అధ్యక్షులు బొమ్మల వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.





## 60 ఏళ్ల కలకు శాశ్వత పరిష్కారం సర్వేపల్లి కాలువకట్ట వాసులకు పట్టాల పంపిణీకి లైన్ క్లియర్

**నెల్లూరు: సెప్టెంబర్ 18, జనసముద్రం జిల్లా ప్రతినిధి.**
నెల్లూరు సిటీ నియోజకవర్గంలోని సర్వేపల్లి కాలువకట్ట వాసుల 60 ఏళ్ల కల సాకారం కాబోతోందని డిప్యూటీ మేయర్ రూప్‌కుమార్ తెలిపారు. ఇచ్చిన మాట ప్రకారం 1215 కుటుంబాలకు శాశ్వత పట్టాలు అందించే ప్రక్రియకు మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ లైన్ క్లియర్ చేశారని వెల్లడించారు. శుక్రవారం నెల్లూరులోని జిల్లా టీడీపీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.సర్వేపల్లి కాలువకట్ట వాసులకు శాశ్వత పట్టాలు ఇప్పించేందుకు మంత్రి నారాయణ అన్ని ప్రభుత్వ శాఖలను సమన్వయం చేస్తూ నిరంతరం కృషి చేశారని రూప్‌కుమార్ తెలిపారు. అధికారుల సూచనల మేరకు దేశంలో తొలిసారిగా గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లో నర్మదా నది పరీవాహక ప్రాంత వాసులకు పట్టాలు ఇచ్చిన విధానాన్ని పరిశీలించి, అదే తరహాలో నెల్లూరు కాలువకట్ట వాసులకు కూడా న్యాయం జరిగేలా మంత్రి ప్రయత్నించారని చెప్పారు.
మంత్రి నారాయణ చొరవతో ఈ నెల 3న రాష్ట్ర మంత్రివర్గం ఆమోదం పొందిందని, దీంతో 1215 కుటుంబాలకు శాశ్వత పట్టాల పంపిణీకి మార్గం సుగమమైందన్నారు.



ఈ నెల 20 వ తేదీ ఆదివారం ఉదయం 11.30 గంటలకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వర్చువల్ విధానంలో పట్టాలను పంపిణీ చేయనున్నారని తెలిపారు. ఇందుకు సంబంధించి పరమేశ్వరి కళ్యాణమండపంలో ఏర్పాట్లు జరుగుతున్నాయని చెప్పారు.

**భగత్‌సింగ్ కాలనీలోనూ 1400 కుటుంబాలకు పట్టాలు**
పేదల సమస్యలను పరిష్కరించడంలో మంత్రి నారాయణ ముందుంటున్నారని రూప్‌కుమార్ అన్నారు. గతేడాది భగత్‌సింగ్ కాలనీలో 1400 కుటుంబాలకు శాశ్వత పట్టాలు ఇప్పించిన విషయాన్ని గుర్తుచేశారు. పేదలకు అండగా నిలవాలన్న సంకల్పంతో ఎన్నో ఏళ్లుగా పరిష్కారం కాని సమస్యలను మంత్రి నారాయణ చొరవతో పరిష్కరిస్తున్నారని చెప్పారు.

**అసత్య ఆరోపణలతో ఉనికిని కాపాడుకునే ప్రయత్నం**
పేదల పక్షపాతిగా పనిచేస్తున్న మంత్రి నారాయణపై వైఎస్సార్‌సీపీ నేతలు సత్యదూరమైన ఆరోపణలు చేస్తున్నారని రూప్‌కుమార్ విమర్శించారు. రోజుకో అబద్ధం చెప్పి తమ ఉనికిని కాపాడుకునే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. వైఎస్సార్‌సీపీ నేతల దుర్మార్గాన్ని ప్రజలు గమనిస్తున్నారని, స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు తమ ఓటుతోనే సమాధానం చెబుతారని పేర్కొన్నారు.
విలేకరుల సమావేశంలో నగర టీడీపీ అధ్యక్షుడు మామిడాల మధు, కార్పొరేటర్ కర్తం ప్రతాప్‌రెడ్డి, టీడీపీ నేతలు బాలాజీ, తిరుమలనాయుడు, జహీర్ తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేదకు ఎమ్మెల్యే అండ.. సీఎంఆర్ఎఫ్ ద్వారా రూ.2 లక్షల ఎల్ఓసీ మంజూరు

**జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా సెప్టెంబర్ 18 ద్వారకాతిరుమల**

అనారోగ్యంతో బాధపడుతున్న నిరుపేదకు గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు అండగా నిలిచారు.మండలంలోని పంగిడిగూడెం గ్రామానికి చెందిన నాగన్న బోయిన గంగాధర్ రావు అనారోగ్యంతో ఏలూరు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. నిరుపేద కుటుంబం కావడంతో వైద్య ఖర్చులు భారంగా మారాయి. విషయం స్థానిక నాయకుల ద్వారా ఎమ్మెల్యే దృష్టికి వెళ్లింది.వెంటనే స్పందించిన ఎమ్మెల్యే ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా రూ.2,01,460 విలువైన ఎల్ఓసీని మంజూరు చేయించారు. దీంతో గంగాధర్ రావుకు మెరుగైన వైద్యం అందేందుకు అవకాశం కలిగింది.ఆపదలో అండగా నిలిచి తక్షణ సాయం అందించిన ఎమ్మెల్యేకు కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

## ఆపన్నహస్తం లా ముఖ్యమంత్రి సహాయ నిధి నిలుస్తుంది : ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి

**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, మాచర్ల, సెప్టెంబర్ 18;**





అనారోగ్యంతో ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న వారికి ఆపన్న హస్తంలా ముఖ్యమంత్రి సహాయ నిధి నిలుస్తుందని మాచర్ల నియోజకవర్గం ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి అన్నారు. శుక్రవారం మాచర్ల వ్యవసాయ మార్కెట్ నందు అర్హులకు సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పలువురు కూటమి నాయకులు, కార్యకర్తలు, అర్హులైన లబ్ధిదారులు పాల్గొన్నారు.

## ఏకదంతా కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా మహా అన్నదానం





కూరగాయల అలంకరణలో విఘ్నేశ్వరుడు

**జన సముద్రం న్యూస్ ఏలూరు జిల్లా సెప్టెంబర్ 18 ద్వారకాతిరుమల**

ద్వారకాతిరుమల గ్రామంలో గణేష్ నవరాతి వేడుకలు కన్నులపండువగా సాగుతున్నాయి. ఇందులో భాగంగా పోలీస్ స్టేషన్ సెంటర్ వద్ద గల శ్రీ విగ్నేశ్వర స్వామి వారి ఆలయంలో శుక్రవారం ఏకదంతా కమిటీ ఆధ్వర్యంలో, గ్రామ ప్రజల సహకారంతో మహా అన్నదాన కార్యక్రమం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ పవిత్ర సందర్భంగా ఉదయం స్వామివారికి ప్రత్యేక పూజలు శాస్త్రోక్తంగా జరిగాయి. ముఖ్యంగా విఘ్నేశ్వరుడి విగ్రహాన్ని వివిధ రకాల కూరగాయలతో ఎంతో ఆకర్షణీయంగా అలంకరించారు.

ఈ ప్రత్యేక అలంకరణ భక్తులను ఎంతగానో ఆకట్టుకుంది.అన్నదాన కార్యక్రమంలో స్థానిక ప్రజలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి తీర్థప్రసాదాలను స్వీకరించారు. ఏకదంతా కమిటీ సభ్యులు మరియు గ్రామస్థుల సహకారంతో ఈ కార్యక్రమం విజయవంతంగా ముగిసింది.

## పలు వార్డులో పర్యటించిన ఎమ్మెల్యే నాయకర్





**నరసాపురం సెప్టెంబర్ 18 జనసముద్రం ప్రతినిధి ధనుంజయ్**

నిరంతరం ప్రజాక్షేత్రంలో ఉంటూ, పారదర్శకమైన పాలన అందించాలనే దృఢ సంకల్పంతో సాగుతున్న "ఇంటింటికి మీ నాయకర్" కార్యక్రమంలో భాగంగా శుక్రవారం నరసాపురం పట్టణం 10,11వ వార్డులో రాష్ట్ర ప్రభుత్వ విప్, శాసనసభ్యులు బొమ్మిడి నాయకర్ పర్యటన చేపట్టారు. ప్రజల ముంగిటకే నేరుగా వెళ్లి వారి జీవన పరిస్థితులను, వార్డులో నెలకొన్న దీర్ఘకాలిక సమస్యలను ఆత్మీయంగా అడిగి తెలుసుకున్నారు. పాలనలో

అలసత్వానికి తావులేకుండా సామాన్యుడి కష్టాన్ని విని, పెండింగ్ సమస్యలను తక్షణమే పరిష్కరించాలని అధికారులకు కఠిన ఆదేశాలు జారీ చేశారు.

## పేద కుటుంబానికి అండగా కూటమి ప్రభుత్వం సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా 43000 ఆర్థిక సహాయం..!

**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, కారంపూడి, సెప్టెంబర్ 18;**



మాచర్ల నియోజకవర్గం లోని కారంపూడి కి చెందిన సాగినబోయిన రంగమ్మ అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొందారు. ఆమె కుటుంబ సభ్యులు సీఎం రిలీఫ్ ఫండ్కు దరఖాస్తు చేసుకోగా, ప్రభుత్వం స్పందించి 43,000 ఆర్థిక సహాయాన్ని మంజూరు చేసింది.

ఆ సహాయాన్ని నియోజకవర్గ ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి చేతులమీదుగా అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కారంపూడి పట్టణ టిడిపి మాజీ అధ్యక్షులు కటికల బాలకృష్ణ, తండా మస్తాన్ జానీ, మాచర్ల పట్టణ టిడిపి అధ్యక్షులు కొమెర దుర్గారావు, టీడీపీ సీనియర్ నాయకులు కంభంపాటి అనిల్ కుమార్ పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉచిత శిక్షణకు పేరును నమోదు చేసుకోవాలి :- డిండి ఎస్ఐ

**జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 18: డిండి :-**

నల్లగొండ జిల్లా గుండ్లపల్లి డిండి మండలంలో ఎస్సై, పోలీస్ కానిస్టేబుల్ జాబ్ కొరకు ఎవరైతే ఆన్లైన్ అప్లికేషన్ చేసుకున్నారో వారికి నల్లగొండ పోలీస్ ఆధ్వర్యంలో ఉచిత కోచింగ్ శిబిరంను ఏర్పాటు చేశారని డిండి ఎస్ఐ బాలకృష్ణ తెలిపారు.ఈ అవకాశాన్ని అభ్యర్థులందరూ సద్వినియోగ పరచుకోవాలని కోరారు. ఉచిత శిక్షణ కొరకై మండలంలోని అభ్యర్థులందరూ డిండి పోలీస్ స్టేషన్ నందు 19/09/ 2026 ఉదయం 9 గంటలకు హాజరై తమ పేరును నమోదు చేసుకోవాలని తెలిపారు.పేరు నమోదు చేసుకున్న అభ్యర్థులకు ఉచిత శిక్షణ ఎంపిక కొరకై జిల్లా కేంద్రంలో స్క్రీనింగ్ టెస్ట్ నిర్వహించడం జరుగుతుందని సూచించారు. ఎంపికైన అభ్యర్థులకు భోజన వసతి,అకామిడేషన్ తోపాటు స్టడీ మెటీరియల్ ఉచితంగా ఇవ్వడం జరుగుతుందన్నారు.

## అభివృద్ధిపథంలో కూటమి ప్రభుత్వం ముఖ్య అధితి గా ఎమ్మెల్యే. పాశిం.సునీల్ కుమార్.

**నెల్లూరు, సెప్టెంబర్ 18, జనసముద్రం జిల్లా ప్రతినిధి.**



దేశానికి రదసారధి దేశ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అని ఎమ్మెల్యే & రాష్ట్ర టీడీపీ ప్రధాన కార్యదర్శి,పాశిం.సునీల్ కుమార్ స్పష్టంచేశారు. ఆయన శుక్రవారం గూడూరు పట్టణంలోని దేశ ప్రధాన మంత్రి వర్యులు నరేంద్ర మోదీ జన్మదినం సందర్భంగామరియువారుప్రజాసేవలో25సంవత్స రాలుపూర్తిచేసుకున్నశుభ సందర్భంగాసేవాసంకల్ప్ అభియాన్ కార్యక్రమంలో భాగంగాబీజేపీ నాయకులు గూడూరు ఆదిశంకర కాలేజ్ నందు ఏర్పాటు చేసిన మెగా రక్తధాన శిభిరం కార్యక్రమంలో పాల్గొని ఎమ్మెల్యే. పాశిం.

మాట్లాడుతూదేశ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ 76వజన్మదినంసందర్భం గా నిన్న అంత మేమందరం ఆశీర్వాద దీపోత్సవం కార్యక్రమం చేపట్టామని అన్నారు. అలాగే ఈ రోజు బీజేపీ నాయకులతో కలసి గూడూరు లోని అది శంకర్ కాలేజ్ నందుఏర్పాటు చేసిన రక్తదానం శిభిరంలో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందని ఎమ్మెల్యే అన్నారు.ఈ దేశానికి అయన ప్రధాన మంత్రిగా ఉన్నారు కాబట్టే రాష్ట్రం లో మన నాయకుడు చంద్రబాబు నాయుడు నిధులను మంజూరు చేయంచుకోని ఈ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారు.

గతప్రభుత్వంలోరాజదాని అభివృద్ధికి ఒక్కరూపాయి కూడ ఖర్చుపెట్టాలెదని ఎమ్మెల్యే ఆవేదన వ్యక్తం చేశారు.కూటమి ప్రభుత్వం చేతుల మీదుగా శంఖు స్థాపన చేసిన అమరావతి ఈ రోజు ఎంత అభివృద్ధి పథంలో నడుస్తుందో మన అందరికి తెలుసున్నారు. ఈ రాష్ట్రానికి ఎన్నో పరిశ్రమలను మంజూరు చేశారని. అలాగే దేశ ప్రధానిగా అయనఉన్నారు. కాబట్టే ఆపరేషన్ సింధూర్అంతవిజయవంతంఅయిందన్నారు.కాబట్టి వారు ఆయురారోగ్యాలతో మరెన్నో సేవలు మన దేశానికిమనఆంధ్రప్రదేశ్కుఅందించాలనిమనస్పూ ర్తిగాకోరుకుంటున్నానుఎమ్మెల్యే పాశిం. సునీల్ కుమార్అనిఅన్నారు.ఈకార్యక్రమం లో గూడూరు బీజేపీ నాయకులు. టీడీపీ నాయకులు. తదితరులు పాల్గొన్నారు..

## ఆత్మకూరులో పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించిన మంత్రి ఆనం రామనారాయణరెడ్డి

## విద్యార్థులు, ఉపాధ్యాయులకు మెరుగైన మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత

**నెల్లూరు, సెప్టెంబర్ 18 : జనసముద్రం జిల్లా ప్రతినిధి**





ఆత్మకూరులో రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి శుక్రవారం పర్యటించి పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆత్మకూరులోని వెస్ట్ ఎంపీపీఎస్ పాఠశాల ప్రాంగణంలో రూ. 28.30 లక్షల వ్యయంతో నిర్మించిన భవిత భవనాన్ని చిన్నారులతో కలిసి మంత్రి ప్రారంభించారు.

అనంతరం ఆత్మకూరు మండల పరిషత్ కార్యాలయ ప్రాంగణంలో రూ.53 లక్షల వ్యయంతో నిర్మించిన ప్రాథమిక వనరుల కేంద్రం (ఎంఆర్సీ), మండల విద్యాశాఖాధికారి కార్యాలయ భవనాన్ని మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ప్రారంభించారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ విద్యార్థులు, ఉపాధ్యాయులకు మెరుగైన మౌలిక వసతులు కల్పించేందుకు ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. విద్యా రంగంలో అవసరమైన మౌలిక సదుపాయాలను అందుబాటులోకి తీసుకురావడం ద్వారా విద్యార్థులకు మెరుగైన విద్యా వాతావరణాన్ని కల్పించేందుకు ప్రభుత్వం చర్యలు చేపడుతోందన్నారు.

ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్ష ఏపీసి వెంకటసుబ్బయ్య, విద్యాశాఖ అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## ప్రతి అధికారి ప్రజల కోసమే పని చేయాలి : అలసత్వం వహిస్తే చర్యలే ఎమ్మెల్యే డాక్టర్ నెలవల. విజయశ్రీ

**నెల్లూరు, సెప్టెంబర్ 18, జన సముద్రం జిల్లా ప్రతినిధి.**



ప్రభుత్వంలో పనిచేస్తున్న ప్రతి అధికారి ప్రజల శ్రేయస్సు, సమస్యల పరిష్కారం కోసమే పనిచేయాలని, అలసత్వం వహిస్తే చర్యలు తప్పవు అన్నట్లు ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ స్పష్టం చేశారు. శుక్రవారం ఎమ్మెల్యే తడ మండల పరిధిలోని మా బట్టు గ్రామంలో ఏర్పాటు చేసిన ప్రజా దర్బార్ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆ గ్రామంతో పాటు, పరిసర ప్రాంత గ్రామాల నుండి ప్రజలు సమర్పించిన వినతులను స్వీకరించి వారి సమస్యను బట్టి ఆయా శాఖల అధికారులకు అందజేస్తూ, నిర్ణీత గడువులోపు ప్రతి సమస్యకు పరిష్కారం చూపాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వంపై నమ్మిక తో ఈ కార్యక్రమానికి హాజరై సమర్పించిన అర్జీలకు పరిష్కారం చూపితేనే ఈ కార్యక్రమానికిపరమార్థం ఉంటుందని పేర్కొన్నారు. అన్ని శాఖలకు సంబంధించిన55 ఫిర్యాదులు సమర్పించినట్లు అధికారులు వివరించారు. అధికంగా31 రెవిన్యూ ఫిర్యాదులే అందాయి.

అనంతరం రానున్న స్థానికల ఎన్నికల దృష్ట్యా మండల టిడిపి నాయకులతో సమీక్ష సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ పాలనపై ప్రజల్లో ఉన్న అభిప్రాయాలు, సంక్షేమ పథకాలు అమలు వంటి అంశాలపై ప్రధానంగా చర్చించారు. స్థానిక ఎన్నికల్లో కూటమి పార్టీ బలపరిచిన అభ్యర్థుల విజయానికే పార్టీ కేడర్ ప్రణాళికతో పని చేయాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు సెల్వం, మత్స్యకార సొసైటీ రాష్ట్ర అధ్యక్షులు బొమ్మన శ్రీధర్, పార్టీ నాయకులు రాజారెడ్డి, తాసిల్దార్ రవికుమార్, పిహెచ్ సి డాక్టర్, పలు శాఖల అధికారులు, పార్టీ క్లస్టర్ ఇంచార్జ్ లు ప్రజలు హాజరయ్యారు.

## ప్రతి ఇంటికి స్వచ్ఛమైన తాగనీరు అందించడమే ప్రధాన లక్ష్యం ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్







**మొగల్తూరు సెప్టెంబర్ 18 జనసముద్రం ప్రతినిధి ధనుంజయ్**

నరసాపురం నియోజకవర్గం మొగల్తూరు పరిధిలోని కొత్తకాయలతిప్ప మరియు పెద్దపల్లవపాలెం గ్రామాలలో నూతనంగా నిర్మించిన 60,000 వేల లీటర్ల సామర్థ్యం గల ఓవర్ హెడ్ వాటర్ ట్యాంకులను రాష్ట్ర ప్రభుత్వ విప్, శాసనసభ్యులు బొమ్మిడి నాయకర్ లాంఛనంగా ప్రారంభించారు. ప్రతి గడపకూ స్వచ్ఛమైన రక్షిత మంచినీటిని నిరంతరాయంగా అందించాలన్న ప్రభుత్వ సంకల్పానికి ఈ నిర్మాణాలే నిదర్శనం. పల్లెల్లో మౌలిక వసతుల కల్పనలో ఎక్కడా రాజీ పడే ప్రసక్తే లేదని ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయకర్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో లక్కు పెద్దిరాజు లక్కు బాలాజీ లక్కు వెంకటేశ్వరరావు లక్కు రాంబాబు లక్కు బాబి పిప్పళ్ళ హరిబాబు కూటమి నాయకులు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## దివ్యాంగుల సమస్యల పరిష్కారానికి వినతి

## మదర్ తెరిసా దివ్యాంగుల సంఘ అధ్యక్షుడు చిక్కాల వాసు ఆధ్వర్యంలో వినతి సమర్పించిన సంఘస్తులు

**మొగల్తూరు సెప్టెంబర్ 18 జనసముద్రం ప్రతినిధి ధనుంజయ్**





నియోజకవర్గ స్థాయి మొగల్తూరు ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించిన ప్రత్యేక పీజీఆర్ఎస్లో జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణికి దివ్యాంగుల సమస్యల పరిష్కారం కోరుతూ మదర్ థేరిసా దివ్యాంగుల సంఘం అధ్యక్షుడు చిక్కాల వాసుతో కలిసి సంఘ సభ్యులు వినతిపత్రం అందజేశారు. దివ్యాంగులు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లిన సంఘం సభ్యులు, వాటికి సంబంధించి ప్రభుత్వం నుంచి తగిన చర్యలు తీసుకుని పరిష్కారం చూపాలని కోరారు. దివ్యాంగులకు అందాల్సిన సంక్షేమ పథకాలు, సౌకర్యాలు సక్రమంగా అందేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. వినతిపత్రాన్ని స్వీకరించిన కలెక్టర్ సమస్యలను పరిశీలించి, సంబంధిత అధికారులతో మాట్లాడి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు సంఘం సభ్యులు తెలిపారు.

# ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని వేగవంతంగా పరిష్కరించడమే ప్రత్యేక పిజిఆర్ఎస్ లక్ష్యం :-జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి





**మొగల్తూరు సెప్టెంబర్ 18**
**జనసముద్రం ప్రతినిధి ధనుంజయ్**

ప్రజల సమస్యలను వారి వద్దకే వెళ్లి నేరుగా తెలుసుకుని, సంబంధిత అధికారుల సమన్వయంతో వాటిని వేగవంతంగా పరిష్కరించాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఒక నెల ఒక నియోజకవర్గం నాలుగు పర్యటనలు కార్యక్రమంలో భాగంగా ప్రత్యేక ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు.

శుక్రవారం మొగల్తూరు ఎంపీడీవో కార్యాలయంలో నియోజకవర్గ స్థాయి లో నిర్వహించిన 2 వ ప్రత్యేక పి జి ఆర్ఎస్ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్, స్థానిక శాసనసభ్యులు బొమ్మిడి నాయకర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వివిధ గ్రామాల నుంచి ప్రజలతో నేరుగ మాట్లాడి వారి సమస్యలు, ఇబ్బందులను జరిగిందన్నారు. నియోజకవర్గ స్థాయిలో వచ్చిన ప్రజల నుండి 124 ఫిర్యాదులను స్వీకరించారు. వాటికి సంబంధిత అధికారులకు అందజేస్తూ సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం పదేపదే ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి లేకుండా, పిజిఆర్ఎస్ ద్వారా వారి సమస్యలను స్వీకరించి నిర్ణీత సమయంలో పరిష్కరించేలా అధికారులు పనిచేయాలని సూచించారు. ప్రతి ఫిర్యాదును బాధ్యతగా స్వీకరించి, సమస్యకు సంబంధించిన పూర్తి వివరాలను పరిశీలించి, నిబంధనల మేరకు పరిష్కారం చూపాలని ఆదేశించారు. ఏ సమస్య ఏ శాఖకు సంబంధించినదో గుర్తించి, సంబంధిత అధికారుల సమన్వయంతో పరిష్కార ప్రక్రియను వేగవంతం చేయాలని అన్నారు.

పి జి ఆర్ ఎస్ లో అందిన ప్రతి ఫిర్యాదును ఆన్‌లైన్ లో నమోదు చేసి, దాని పరిష్కార స్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని ఫిర్యాదుదారునికి సమస్య పరిష్కారంపై స్పష్టమైన సమాచారం అందించాలని, జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో స్థానిక శాసనసభ్యులు మరియు ప్రభుత్వ విప్ బొమ్మిడి నాయకర్ మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన పరిపాలన అందించడం, ప్రభుత్వ సేవలను మరింత చేరువ చేయడం, సమస్యలకు సత్వర పరిష్కారం చూపడం అధికారుల ప్రధాన లక్ష్యమని అన్నారు.

ప్రత్యేక పిజిఆర్ఎస్ కార్యక్రమానికి హాజరైన ప్రజల నుంచి ఫిర్యాదులను స్వీకరించిన అనంతరం, వాటి పరిష్కారానికి సంబంధిత శాఖల అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు.

పెండింగ్‌లో ఉన్న సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు. నియోజకవర్గంలో చేయవలసిన అభివృద్ధి పనులు పై అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు రాబోయే పుష్కరాలను దృష్టిలో ఉంచుకొని రహదారుల అభివృద్ధి పై ప్రత్యేక శ్రద్ధ చూపాలని కోరారు అర్హులైన వారికి ప్రభుత్వ పథకాలు అందేలా చూడాలని కోరారు.

**స్వీకరించిన ఫిర్యాదులు కొన్ని**

మొగల్తూరు మండలం జెట్టిపాలెం గ్రామానికి చెందిన చిర్ల వెంకట సుబ్బలక్ష్మి తన భర్త నుంచి విడాకులు పొంది ఒంటరిగా జీవిస్తున్నాను ఒంటరి మహిళ పింఛన్ మంజూరు చేయాలని కోరారు. నరసాపురం మండలం చామకూరిపాలెం పంచాయతీ కొండవీటి కొడప గ్రామానికి చెందిన ఆచంట సత్యనారాయణ తన రేషన్ కార్డులో చిన్న కుమార్తెతో పాటు ఆమె భర్త, అత్తగారి పేర్లు కూడా నమోదై ఉన్నాయని దీంతో తాను పింఛన్‌కు దరఖాస్తుచేసుకున్నప్పుడుఅనర్హుడిగా చూపిస్తున్నారని తన రేషన్ కార్డు నుండి వారి పేర్లను తొలగించి, అర్హత మేరకు తనకు పింఛన్ మంజూరు చేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు. మొగల్తూరు పంచాయతీ పరిధిలోని నక్కవారిపాలెం, పడమటిపాలెం గ్రామాలకు చెందిన కె.వి. సత్యనారాయణ, ఐ. దుర్గారావు, కె. ఆనందరావు తదితరులు6 మొగల్తూరు నుంచి పడమటిపాలెం, కొత్తపాలెం మీదుగా భీమవరం వెళ్లే ప్రధాన రహదారి మరియు మొగల్తూరు గొల్లగూడెం నుంచి నక్కవారిపాలెం వెళ్లే అడ్డరోడ్డు పూర్తిగా పాడైపోయి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రెండు రహదారులను నిర్మించి గ్రామ ప్రజల ఇబ్బందులను తొలగించాలని కోరారు. నరసాపురం మండలం సీతారామపురం గ్రామం కొత్తపేటకు చెందిన తమనం రాజేశ్వరి తనకు ఐదు సెంట్ల ఇంటి స్థలం ఉందని తెలిపారు. తన ఇంటి స్థలానికి సంబంధించిన సరిహద్దు గోడపై సరిహద్దుదారులు అక్రమంగా నిర్మాణాలు చేపట్టారని ఆమె కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. అక్రమ నిర్మాణాలను పరిశీలించి తొలగించి, తనకు న్యాయం చేయాలని ఆమె కలెక్టర్‌ను కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ కె.ఆర్ కల్పశ్రీ ,ఆర్ డి ఓ దాసిరాజు, డి పి ఓ దోసిరెడ్డి, స్వర్ణ గ్రామం స్వర్ణ వార్డు జిల్లా అధికారి ఎ వెంకట లక్ష్మీ, తాసిల్దార్లు ఎండి అబ్దుల్ ఫరూక్ , నాగార్జున, ఎంపీడీవో
సి హెచ్ త్రిశూలపాణి, నరసాపురం నియోజకవర్గం టి డి పి ఇన్చార్జి పొత్తూరి రామరాజు,వివిధ శాఖల జిల్లా, డివిజన్, మండల స్థాయి అధికారులు మరియు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




# ప్రజా సమస్యల అర్జీలు స్వీకరించిన కూటమి నాయకులు



**జన సముద్రం న్యూస్ ప్రతినిధి పండు బాబు సెప్టెంబర్ 18:**

ఏలూరు జిల్లా కైకలూరు నియోజకవర్గం కైకలూరు మండలం కైకలూరు లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యా,ఐ.టి శాఖ మంత్రి నారా లోకేష్ " ఆదేశానుసారం ప్రతి శుక్రవారం నిర్వహించే " గ్రీవెన్స్ డే - ప్రజా సమస్యల పరిష్కార వేదిక " కార్యక్రమం లో పాల్గొని ప్రజలనుంచి కైకలూరు,తామరకొల్లు రాచపట్నం గ్రామాలు నుంచి అర్జీలు స్వీకరించిన నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కో ఆర్డినేషన్ కన్వీనర్ కొత్త నాగేంద్ర కుమార్ (నాగబాబు),మాజీ ఎమ్మెల్సీ కమ్మిలి విఠల్ రావు,రాష్ట్ర టిడిపి కార్యదర్శి వీరమల్లు నరసింహరావు,కో కన్వీనర్ లు పి.రాధకృష్ణ,నారగాని నాగేశ్వరరావు(కొండా), వల్లభనేని శ్రీనివాస్ చౌదరి (నాని),బొప్పన సుందర రామయ్య,రాష్ట్ర ప్రభుత్వ ఆర్యవైశ్య వెల్ఫేర్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ పైడిమర్రి జయ శ్యామల మాల్యాద్రి,అగ్నికుల క్షత్రియ వెల్ఫేర్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ అంద్రాజు శ్రీనివాసరావు, నాయి బ్రాహ్మణ వెల్ఫేర్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ లంకా రత్నాకర్ రావు,నియోజకవర్గ టిడిపి పరిశీలకులు గంటా త్రిమూర్తులు,మాజీ జడ్పీటీసీ బొమ్మనబోయిన విజయలక్ష్మీ,పోలవరపు లక్ష్మీరాణి,రాష్ట్ర తెలుగుయువత కార్యనిర్వహక కార్యదర్శి పూల రామచంద్రరావు (రాజీ),తెలుగుదేశం పార్టీ నాయకులు వీరాబత్తిన సుధ.యమ్.డి.జానీ, శ్రీ వెంకటేశ్వరస్వామి దేవస్థానము ఛైర్మన్ లక్కింశెట్టి రామమోహనరావు,పట్టణ టిడిపి అధ్యక్షులు పడమట వాసు, ప్రధాన కార్యదర్శి రసూల్ ఖాన్,బూరుబోయిన శ్రీనివాసరావు,వేల్పూరి చంద్రమోహన్,దైతగుంజ రామస్వామి,కూనపరెడ్డి కోటేశ్వరరావు,పళ్ళెం తాతారావు,దొడ్డాకుల నాంచారయ్య,కూర్మ నవీన్, తలారి రాజేష్,గోల్కొండ చందు,సదర్ల సూరి,రఖీబా తదితరులు పాల్గొన్నారు.

# దౌత్యవేత్తకు దీపంతో ఆశీర్వాదం..! లాంగ్ లీవ్ మోది నినాదాలతో కూటమి శ్రేణులు ..!





**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, మాచర్ల , సెప్టెంబర్ 18:**

దేశం గౌరవించ తగిన గొప్ప దౌత్యవేత్త, దార్శనీకులు భారత ప్రధాని నరేంద్ర మోడీజీ సంపూర్ణ ఆయుష్షుతో జీవితకాలం జీవించాలని కూటమి శ్రేణులు నినదించాయి. గురువారం మాచర్ల పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ యార్డ్ నందు నరేంద్ర మోడీ 76వ జన్మదినోత్సవ వేడుకల్లో భాగంగా మోడీజీ ఆయురారోగ్యాలతో జీవించాలని ఆశీర్వదిస్తూ.. కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు చిరు దీపాలను వెలిగించారు. 76 దీపాలను వెలిగించి .., మోడీ బలమైన నాయకత్వాన్ని కొనియాడుతూ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కూటమి పార్టీల నాయకులు కజ్జం సైదయ్య, యాగంటి మల్లికార్జునరావు, కంభంపాటి అనిల్ కుమార్, యొనుముల కేశవరెడ్డి, రాజుబోయిన మధు యాదవ్, కాశీపతి, క్రాంతి కుమార్, యేచూరి సురేష్, గుమ్మడి నాసరయ్య, మాచర్ల పట్టణ టీడీపీ అధ్యక్షులు కొమెర దుర్గారావు, టీడీపీ మహిళా నాయకురాలు పచ్చిపాల అనురాధ, మున్నా రాంబాబు యాదవ్, వజ్రం నాయక్, మంజుల సునీత తదితరులు పాల్గొన్నారు.

# చింతలపూడి మండల పరిషత్ సర్వసభ్య సమావేశం: అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయం



**జనసముద్రం న్యూస్ చింతలపూడి ప్రతినిధి సెప్టెంబర్ 18**

చింతలపూడి మండల ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశం ఘనంగా జరిగింది. ఈ సమావేశంలో గత ఐదు సంవత్సరాలుగా మండలంలో సాధించిన అపూర్వ అభివృద్ధి, చేపట్టిన సంక్షేమ కార్యక్రమాలు మరియు భవిష్యత్ కార్యాచరణపై విస్తృతంగా చర్చించారు.

ఐదేళ్ల ప్రగతి నిరంతర అభివృద్ధి ప్రయాణం

గత ఐదు సంవత్సరాల కాలంలో చింతలపూడి మండలంలో మునుపెన్నడూ లేని విధంగా గ్రామీణ స్థాయిలో విస్తృత అభివృద్ధి పనులు చేపట్టడం జరిగింది. చింతలపూడి ప్రాంతం ప్రధానంగా మెట్ట ప్రాంతం అయినప్పటికీ, స్థానిక రైతులకు సాగునీటి ఎద్దడి లేకుండా తగిన చర్యలు తీసుకున్నాము. గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాలైన రహదారులు, తాగునీరు, విద్యుత్ వంటి సౌకర్యాలను మెరుగుపరిచాము.

రాజకీయాలకు, పార్టీలకు అతీతంగా "గ్రామ ప్రజల అభ్యున్నతే పరమావధిగా" ప్రతి నిర్ణయం తీసుకుని అమలు చేశాము. స్థానిక పరిపాలనలో ప్రజా ప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేయడం వల్లే ఇది సాధ్యమైంది.

ప్రజాప్రతినిధుల సమన్వయం నిధుల వినియోగం

ఈ అభివృద్ధి ప్రయాణంలో మండల పరిషత్ అధ్యక్షుడు లిడాక్టర్ రాంబాబు నాయక్‌లి మరియు జెడ్పీటీసీ లిలినీరజ సమన్వయంతో కలిసి ముందడుగు వేశారు. మండల పరిషత్ నిధులు (MPP) మరియు జిల్లా పరిషత్ నిధులను (ZPP) సద్వినియోగం చేస్తూ, గ్రామాల అవసరాలకు అనుగుణంగా నిధులను కేటాయించి అభివృద్ధి పనులను వేగవంతం చేశారు.

# వల్భాపూర్ సిద్ధి వినాయక యూత్ ఆధ్వర్యంలో ఘనంగా కుంకుమార్చన పూజలు





**ఎల్కతుర్తి, సెప్టెంబర్ 18 (జనసముద్రం)**

హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలం వల్భాపూర్ గ్రామంలోని శ్రీ సిద్ధి వినాయక యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న విఘ్నేశ్వర నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం లక్ష్మీవారం సందర్భంగా కుంకుమార్చన పూజా కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా శివశ్రీ సదానిరంజన్ సిద్ధాంతి ఆధ్వర్యంలో వేదోక్తంగా కుంకుమార్చన పూజ నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేసి వేద ఆశీర్వచనం అందించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. కార్యక్రమంలో బాబు స్వరూప, రాజ్‌కోటి సోనీ, రంజిత్ స్రవంతి, గణేష్ నిరోష, కుమారస్వామి గీత, గంగోత్రి, సురేందర్ మంజుల, రాజేందర్ ఐలమ్మతో పాటు యూత్ సభ్యులు, భక్తులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram